APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 30-01-2025 | సంపుటి : 15 | సంచిక : 196 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

2లో



అర్హులందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

2లో

# లగచర్లలో రేవంత్ చక్రం తిప్పారా?

- క్షేత్రస్థాయిలో జరుగుతున్న తీరుతో అనుమానం?
- ప్రభుత్వానికి ఎదురుతిరిగిన రైతులు తాజాగా యూటర్న్!
- ఫార్మా విలేజ్ కోసం భూములను సేకరించాలని డిసైడ్!
- ఫార్మా విలేజ్ ఏర్పాటుకు భూములు ఇవ్వటానికి సిద్ధం
- పారిశ్రామికవాడ ఏర్పాటుకు ఎన్ని ఎకరాల భూములు అవసరం?
- టార్గెట్‌గా పెట్టుకున్న భూసేకరణలో 80శాతం భూములు వచ్చేసినట్లే!

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**

క్షేత్రస్థాయిలో జరుగుతున్న తీరు చూస్తుంటే అందరిలోను ఇదే అనుమానం పెరిగిపోతోంది. భూములు ఇవ్వటానికి ఒకపుడు ప్రభుత్వానికి ఎదురుతిరిగిన లగచర్ల రైతులు తాజాగా యూటర్న్ తీసుకున్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఇస్తామని రాతమూలకంగా కలక్టర్ కు హామీఇచ్చారు. పోయినఏడాది నవంబర్ నెలలో లగచర్ల మొదటి సారిగా దేశవ్యాప్తంగా సంచలమైంది. రేవంత్ రెడ్డిసొంత నియోజకవర్గం కొడంగల్లో ఏర్పాటుచేయాలని అనుకున్న ఫార్మా విలేజ్ కోసం భూములను సేకరించాలని డిసైడ్ అయ్యింది. ఇందులోభాగంగా నియోజకవర్గంలోని పోలేపల్లి, హకీంపేట, లగచర్ల గ్రామస్తులతో



కలక్టర్ ప్రతీక్ జైన్ గ్రామసభలు నిర్వహించారు. లగచర్లలో గ్రామసభ నిర్వహిస్తుండగా కలక్టర్ పై గ్రామస్తులు, రైతులు దాడిచేసిన విషయం తెలిసిందే. కలక్టర్ పైన గ్రామస్తులు, రైతులు చేసిన దాడి అప్పట్లో దేశవ్యాప్తంగా పెద్ద సంచలమైంది. కలక్టర్‌పై దాడిఘటనలో పోలీసులు దాదాపు 70 మందిని అరెస్టుచేసి నెలలపాటు జైలులోనే ఉంచారు. దాడికి బాధ్యులుగా పోలీసులు గుర్తించిన వారిలో కొందరు ఇంకా పరారీలోనే ఉన్నారు. ఈ దాడికి బీఆర్ఎస్ మాజీ ఎంఎల్ఏ పట్నం నరేందర్ రెడ్డి, స్ధానికనేత సురేష్ కీలకపాత్రదారులని పోలీసులు గుర్తించారు. మాజీ ఎంఎల్ఏని పోలీసులు అరె-




స్టుచేయగా మరో నిందితుడు సురేష్ కొంతకాలం పరారీలో ఉండి తర్వాత కోర్టులో లొంగిపోయాడు. అప్పట్లో అరెస్టయిన రైతులు, గ్రామస్తుల్లో కొందరు ఈమధ్యనే జైలునుండి విడుదలయ్యారు. భూములిచ్చే విషయంలో ప్రభుత్వానికి ఎదు-రుతిరిగిన రైతులు, గ్రామస్తులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ తదితరులు బహిరంగంగా మద్దతుగా నిలిచారు. దాంతో చాలారోజులు రైతులు, గ్రామస్తులు ప్రభుత్వానికి మధ్య పెద్ద వివాదమే నడిచింది. ప్రాణాలుపోయినా సరే భూములు మాత్రం ఇచ్చేదిలేదని రైతులు

మిగతా 2వ పేజీలో...



## కేటీఆర్‌పై కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

- కేటీఆర్ ప్లేస్‌లో నేనుంటే బీఆర్ఎస్ దుకాణం క్లోజ్ చేసేవాడ్ని
- నల్లగొండలో టీహబ్‌కు తాళం వేసిందే కేటీఆర్
- నేను మాట్లాడితే బీఆర్ఎస్ చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది
- నల్లగొండ రైతు ధర్నాలో చేసిన వ్యాఖ్యలకు మంత్రి కౌంటర్
- తెలంగాణ ఉద్యమంలో గద్దర్ ఉన్నరా? బండి సంజయ్ ఉన్నరా?

2లో



## మహాకుంభమేళా విషాద హేల

- తొక్కిసలాటలో 30మంది దుర్మరణం
- మౌని అమావాస్యతో భారీగా తరలివచ్చిన భక్తులు
- చీకట్లో ఎటు వెళ్లాల్లో తెలియక గందరగోళంతో ఘటన
- భారీ చెత్తడబ్బాలు కూడా కారణమంటున్న సాక్షులు
- తక్షణం స్పందించిన యూపి ప్రభుత్వం
- అంబులెన్సుల్లో హుటాహుటిన క్షతగాత్రుల తరలింపు

**బ్యూరోచీఫ్- నీలగిరివార్త :**

గత పక్షంరోజులుగా కోట్లాది మంది వచ్చినా..సాఫీగా సాగిన మహాకుంభమేళాలో అపశృతి చోటుచేసుకున్నది. మౌనా అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంకు చేరుకున్న వేళ తొక్కిసలాట చోటు చేసుకుంది. బుధవారం ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమ-యంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 30మంది మృతిచెందారని ప్రాథమిక సమచారం. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను

మిగతా 2వ పేజీలో...



## మొదటి విడతలో 72వేల ఇళ్లు

వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలన్న మంత్రి

**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక నుంచి బిల్లుల చెల్లింపు వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత వినియోగిస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. మొదటి విడతలో మంజూరైన 72 వేల ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఎలాంటి అక్రమాలు, అవినీతికి తావులేకుండా లబ్దిదారులకు మేలు చేకూరేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపులను ఎక్కడి నుంచైనా నిరంతరం పర్యవేక్షించడానికి ఏఐని వినియోగించాలన్నారు. పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక కోసం ప్రత్యేక

మిగతా 2వ పేజీలో...




## మోగిన మండలి ఎన్నికల నగారా

- ఏపీ,తెలంగాణలలో ఆరు స్ధానాలకు షెడ్యూల్ విడుదల
- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమలు
- ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ, 27న ఎన్నికలు
- మార్చి 3న ఓట్ల లెక్కింపు, ఆపై ఫలితాలు

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**

ఎపి, తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. కాగా ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడించనున్నారు. తెలంగాణ,ఏపీ లోని నాలుగు ఉపాధ్యాయ, రెండు పట్టభద్రుల స్థానానికి

మిగతా 2వ పేజీలో...

## 2 తర్వాతే పంచాయతీ!


- సర్పంచ్ ఎన్నికలపై సర్కారు కసరత్తు
- కులగణన రిపోర్ట్ ఆధారంగా కేబినేట్ చర్చ
- మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష



**హైదరాబాద్- నీలగిరివార్త :**

పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసరత్తును ముమ్మరం చేసింది. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధవ-ువుతోంది. అయితే కులగణనకు సంబంధించిన నివేదిక ఇప్పటికే పూర్తయిందని తెలుస్తోంది. ఈ లెక్కన బీసీలకు 42 శాతం సీట్లు రిజర్వ్ అయ్యే అవకాశం ఉందని సమాచారం. మగ్ర కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మంత్రులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయిలో తెలంగాణ నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే ప్రశంసలు అందుకుందని సీఎం చెప్పారు. సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు.సర్వేకు సంబంధించిన ముసాయిదా నివేదిక సిద్ధమైందని, ఫిబ్రవరి 2వ తేదీ నాటికి కేబినెట్ సబ్ కమిటీకి సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశానికి రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫిబ్రవరి 2 తరువాత ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం

మిగతా 2వ పేజీలో...



## ఇస్రో ప్రయోగాలకు వందనం

- వందో రాకెట్ ప్రయోగం విజయవంతం
- నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ రాకెట్-15
- హర్షాతిరేకం వ్యక్తం చేసిన ఇస్రో ఉద్యోగులు

2లో

## నేటినుంచి వాట్సాప్ గవర్నెన్స్



- వాట్సాప్ గ్రూప్ ద్వారా అందుబాటులోకి పౌరసేవలు
- ప్రభుత్వ సమాచారంతో పాటు, ప్రజల వినతులకు అవకాశం
- పౌరసేవలపై అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి- నీలగిరివార్త :**

దేశంలోనే తొలిసారిగా... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసేవలు అందించేందుకు, ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది. గురువారం నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. వాట్సప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మొదటి దఫాలో 161 సేవలు పౌరులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అధికారిక వాట్సప్ నంబర్‌ను ప్రకటించనుంది. ఆ ఎకౌంట్‌కు వెరిఫైడ్ ట్యాగ్ (టిక్ మార్క్) ఉంటుంది. ఈ నంబరు వన్‌స్టాప్ సెంటర్‌లా పనిచేస్తుంది. తొలిదశలో ఇందులో 161 రకాల సేవలు అందించనున్నారు. భవిష్యత్తులో వీటిని మరింత విస్తృతం చేయనున్నారు. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలంటే... ఈ వాట్సప్ ఖాతా ద్వారా సందేశం పంపిస్తుంది. ఉదాహరణకు . భారీవర్షాలు, వరదల కారణంగా.. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నాం. . మీ ప్రాంతంలో విద్యుత్తు

మిగతా 2వ పేజీలో...

## ఆయిల్‌పాం సాగులో నంబర్ వన్ కావాలి

- లక్ష్యానికి అనుగుణంగా ఆయిల్ పాం సాగు చేపట్టాలి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, నీలగిరివార్త** :ఆయిల్ పాం సాగులో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో ఉంచాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో ఆయిల్ పాం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఆయిల్ పాం సాగు చేపట్టలన్నారు. ఈ సంవత్సరంలో 16,729 ఎకరాలలో ఆయిల్ పాం సాగు చేపట్టగా, మార్చిలోగా 19,271 ఎకరాలలో ఆయిల్ పాం సాగయ్యేటట్టు చర్యలు తీసుకొని, లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఆయిల్ పాం గెలల ధర కూడా పెరిగినందున రైతులను ఆయిల్ పాం సాగు వైపు ప్రోత్సహించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టలన్నారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట ఆయిల్ పాం ప్రాసెసింగ్ యూనిట్ జూన్ 1 కల్లా పూర్తి చేసి, ఆయిల్ పాం గెలల ప్రాసెసింగ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బీచ్ పల్లి, కల్లూరు గూడంలలో ప్రాసెసింగ్ ప్యాక్టరీల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ చేపట్టి, పనులు ప్రారంభించాలన్నారు. దీనివలన ఆయిల్ పాం సాగు చేపడుతున్న కొత్త జిల్లాలలో రైతులకు ప్రయోజనం చేకూరడంతో పాటు, కొత్త రైతులు ముందకు రావడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అదేవిధంగా సంస్థకు ప్రభుత్వం కేటాయించిన భూములను సంస్థ పేరు మీదకు మార్చుకొని, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్పోరేట్ సంస్థ మాదిరిగా పనిచేసేందుకు కార్పోరేట్ మోడల్లో వివిధ

మిగతా 2వ పేజీలో...



## కేటీఆర్‌పై కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

- కేటీఆర్ ప్లేస్‌లో నేనుంటే బీఆర్ఎస్ దుకాణం క్లోజ్ చేసేవాడ్ని
- నల్లగొండలో టీహబ్‌కు తాళం వేసిందే కేటీఆర్
- నేను మాట్లాడితే బీఆర్ఎస్ చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది
- నల్లగొండ రైతు ధర్నాలో చేసిన వ్యాఖ్యలకు మంత్రి కౌంటర్
- తెలంగాణ ఉద్యమంలో గద్దర్ ఉన్నరా? బండి సంజయ్ ఉన్నరా?

**బ్యూరో ఛీఫ్- నీలగిరివార్త :**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నల్లగొండ బీఆర్ఎస్ రైతు ధర్నాలో చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. పదేళ్లుగా నల్లగొండను పట్టించుకోకుండా ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని వచ్చారంటూ కేటీఆర్‌ను ప్రశ్నించారాయన. బుధవారం(జనవరి29) కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. కేటీఆర్ పనికిరానోడు. పనికి రాని మాటలు మాట్లాడుతున్నాడు. నల్లగొండలో కేటీఆర్ మీటింగ్‌కు మా మీటింగ్ కు వచ్చే పల్లీలు,ఐస్ క్రీం లు అమ్ముకునే వారు వచ్చేంత మంది కూడా రాలేదు. నల్లగొండలో టీ హాబ్‌కు తాళం వేసిందే కేటీఆర్. ఎస్‌ఎల్‌బీసీ ఎందుకు పూర్తి చేయలేకపోయారు? కంపెనీలు ఎందుకు తేలేకపోయారు. హరీష్‌రావు,కేటీఆర్ మీరు నా కాలి గోటికి కూడా సరిపోరు. కేటీఆర్ నీలాగా నాపై అవినీతి ఆరోపణలు లేవు.లక్షలకోట్లు సంపాదించుకోలేదు కేసీఆర్ లాగా నేను ఎలక్షన్, కలెక్షన్ చేయలేదు. నేను మాట్లాడితే బీఆర్ఎస్ చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. ప్రతిపక్ష నేత పదవి కోసం హరీష్ రావు,కేటీఆర్ కత్తులతో పొడుచుకుంటున్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా భట్టి పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. బడ్జెట్ సెషన్‌కు కేసీఆర్ వస్తడో రాడో? చెప్పాలి. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ ఉన్నరా?బండి సంజయ్ ఉన్నరా? గద్దర్‌కు అవార్డ్ ఇస్తే తప్పేంటి? కేంద్ర మంత్రిహోదాలోఉన్న బండి సంజయ్ అలా మాట్లాడకుండా ఉండాల్సింది. కేసీఆర్ కంటే లాలూ ప్రసాద్ యాదవ్ ఎంతో నయం అని కోమటిరెడ్డి అన్నారు. లాలూ జైల్లో? ఉన్నప్పుడు బయట ఉన్న ఆయన కొడుకులు ఎంపీ సీట్లు గెలిపించారు. కానీ, కేటీఆర్ ఒక్క సీటు అయినా గెలిచారా? కేటీఆర్ ప్లేస్‌లో నేను ఉంటే ఈపాటికి బీఆర్ఎస్ దుకాణం క్లోజ్ చేసేవాడ్ని అని కోమటిరెడ్డి అన్నారు.

## నేటినుంచి వాట్సాప్ గవర్నెన్స్

మొదటిపేజీ తరువాయి..
సబ్‌స్టేషన్ల మరమ్మతుల కారణంగా.. ఫలానా సమయంలో విద్యుత్తు సరఫరా ఉండదు. వైరస్‌లు వ్యాప్తిలో ఉన్నందున ఈ జాగ్రత్తలు తీసుకోండి. మీ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశముంది. అప్రమత్తంగా ఉండండి. మీ ప్రాంతంలో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి లాంటి సమాచారాన్ని ఒకేసారి కోట్లమందికి చేరవేస్తారు. ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు ఏవైనా ఇవ్వాలనుకుంటే.. ఈ నంబరుకు మెసేజ్ చేస్తే... వెంటనే వారికి ఒక లింక్ వస్తుంది. అందులో సంబంధిత వ్యక్తి పేరు, ఫోన్ నంబరు, చిరునామా పొందుపరిచి.. వినతిని టైప్ చేస్తే సరిపోతుంది. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తాము ఇచ్చిన వినతి పరిష్కారం ఎంతవరకూ వచ్చింది? ఎవరివద్ద ఉందనేది తెలుసుకోవచ్చు. తమ పరిధిలో మురుగు కాలవల లీకేజీలు, రోడ్ల గుంతలు వంటివి ఫొటోలు తీసి పెట్టొచ్చు. వాతావరణ కాలుష్యంపైనా ఫిర్యాదులు చేయొచ్చు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అర్హతలు, పథకాల లబ్ధి గురించి ఈ వాట్సప్ నంబరుకు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్‌లో పంపిస్తారు. అందులో నుంచి మీకు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, అక్కడే టికెట్లు, వసతి సహా అన్ని బుక్ చేసుకోగలరు. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులు ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించొచ్చు. ట్రేడ్ లైసెన్సులు పొందొచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్ బుకింగ్, వసతి బుకింగ్, విరాళాలు పంపడం వంటివి చేయొచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డుల యాక్సెస్, వివిధ సర్టిఫికెట్లు పొందొచ్చు.

## ఆయిల్‌పాం సాగులో నంబర్ వన్ కావాలి

మొదటిపేజీ తరువాయి..
విభాగాలకు నిపుణత కలిగిన సిబ్బందిని నియమించుకునేట్టుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను రైతులకు మరియు పవర్ లూమ్ పరిశ్రమకు అందించాలని సెస్ అధికారులను మంత్రి గారు ఆదేశించారు. అదనంగా ట్రాన్స్ ఫార్మర్లను అందుబాటులో ఉంచుకొని, సమస్య వచ్చిన వెంటనే మార్చి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా విద్యుత్ రెగ్యులేటరి కమిషన్ నియమాల ప్రకారం సంస్థను నడిపించాలన్నారు. సంస్థ సిబ్బంది ప్రజాప్రతినిధులను కలుపుకొని వారి సూచనల మేరకు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. చేనేత అభయ హస్తము పథకంను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలన్నారు. ఈ పథకమును త్వరితగతిన అమలు చేయుటకు నేత కార్మికులకు అవగాహన కార్యక్రమములు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని మరమగ్గాల యూనిట్లకు 25 యూనిట్ల వరకు 50శాతం విద్యుత్ సబ్సిడీ అమలు చేయాలని, యారన్ డిపో ద్వారా ఆసాములకు మాత్రమే నూలు పంపిణీ చేయాలని ఆదేశించినారు.


## 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

**ఢిల్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు కొన్ని రోజులకు ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోను బుధవారం విడుదల చేసింది. రాజధానిలో అధికారంలోకి వచ్చినట్లయితే, కుల గణన నిర్వహిస్తామని, పూర్వాంచలీలకు ఒక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామన కాంగ్రెస్ వాగ్దానం చేసింది. 2013లో ఆప్ చేతిలో అధికార చ్యుతి పొందిన కాంగ్రెస్ మహిళలకు నెలకు రూ. 2500 గ్రాంట్ ఇస్తామని, 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేసా- మని, రూ. 500 ధరకు ఎల్‌పిజి సిలిండర్లు సమకూరుస్తామని కూడా వాగ్దానం చేసింది. పార్టీ గ్యారంటీల్లో రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సదుపాయం, ఉచిత రేషన్ కిట్లు పంపిణీ కూడా ఉన్నాయి. మేనిఫెస్టోను 22 ప్రధాన దృష్టి రంగాలుగా విభజించడమైంది. ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ మేనిఫెస్టోను విడుదల చేశారు. కాంగ్రెస్ కమ్యూనికేషన్ల ఇన్‌చార్జి జైరామ్ రమేష్ ఆయన వెంట ఉన్నారు. విద్యాధిక నిరుద్యోగ యువతకు ఒక సంవత్సరానికి నెలకు రూ. 8500 ఆర్థిక సహాయాన్ని కూడా మేనిఫెస్టో వాగ్దానం చేస్తోంది. రూ. 5 ధరకు భోజనం సరఫరా చేసే 100 ఇందిరా క్యాంటీన్లను నగర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని కూడా పార్టీ ప్రతిపాదించింది.

# చంద్రబాబు విజన్.. తెలంగాణ మంత్రి ఫిదా!

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటనలో అనుసరించిన వ్యూహంపై తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించిన వాస్తవాలు పలువురిని ఆశ్చర్యంలో ముంచెత్తాయి. దావోస్ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ కు ఎలాంటి పెట్టుబడులు రాలేదని వైసీపీ పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వేళ తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. ఏడు పదుల వయసు ఐనప్పటికీ ఓ యువకుడిలా చంద్రబాబు కష్టపడుతుంటారని అందరికి తెలిసి విషయమే. ఈ విషయం ఇటీవలి దావోస్ పర్యటనలోనూ అదే విషయం నిజమైంది. ఎవరు ఎలాంటి విమర్శలు చేసినా తాననుకున్నది సాధించే వరకు ఆయన ముందుకు సాగుతారు. అయితే చంద్రబాబుకు పరిపాలనా దక్షత లేదని మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రచారం చేస్తున్నారు. ఆయన మంత్రివర్గంలో మంత్రిగా పని చేసిన ఆర్ కె రోజా అయితే అదే పనిగా చంద్రబాబుపై లేనిపోని విషయాలు చెబుతూ ఆయన వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా మాట్లాడుతూనే ఉంటారు. దానికి భిన్నంగా పొరుగు రాష్ట్రమైన తెలంగాణ ఐటీ శాఖ మంత్రి, కాంగ్రెస్ నేత దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పందించడం పలువురిని ఆశ్చర్యపరిచింది. ఆయన చంద్రబాబుపై ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ సెక్రటేరియట్‌లో మీడియాతో



చిట్‌చాట్ చేసిన శ్రీధర్ బాబు..చంద్రబాబు విజన్‌కు సెల్యూట్ కొట్టారు. చంద్రబాబు మంచి ప్లాన్‌తో దావోస్ వచ్చారన్నారు శ్రీధర్ బాబు. ఆంధ్రప్రదేశ్‌కు అద్భుతమైన వనరులు ఉన్నాయని, పొడవైన సముద్ర తీరం ఉండడంతో ఏపీకి పరిశ్రమలు క్యూ కట్టే అవకాశం ఉందన్నారు. ఎంవోయూలు చేసుకున్న వాటిపై ఎందుకు ప్రకటన చేయ- లేదని లోకేష్‌ను అడిగితే..ఆ వివరాలను ఏపీ వేదికగానే ప్రకటిస్తామని తనతో చెప్పారన్నారు శ్రీధర్ బాబు. ఈ ప్రకటనతోనే చంద్రబాబు టీం పకడ్బందీ ప్లాన్‌తోనే దావోస్‌కు వచ్చిందన్న విషయం అర్థమైందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టించేందుకు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు అల్టిమేట్ అంటూ పొగడ్తలు కురిపించారు శ్రీధర్ బాబు. దావోస్‌లో చంద్రబాబు చాలా పెద్దరికంతో వ్యవహరించారని చెప్పుకొచ్చారు శ్రీధర్ బాబు. హైదరాబాద్ అభివృద్ధిని డిస్టర్బ్ చేయాలనే ఆలోచన చంద్రబాబులో ఏ మాత్రం లేదన్నారు శ్రీధర్ బాబు. ఇక దావోస్‌లో మైనస్ 8 నుంచి మైనస్ 11 డిగ్రీల చలిలోనూ చంద్రబాబు స్వెటర్ వేసుకోకపోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. మేమంతా స్వెటర్లు, జాకెట్లు వేసుకుంటే ఆయన మాత్రం ఇక్కడిలాగే సాధారణ దుస్తుల్లో పెట్టుబడుల వేట కొనసాగించారని గుర్తు చేసుకున్నారు. చంద్రబాబు ఈ వయసులోనూ చాలా ఉత్సాహంగా, ఫిట్‌గా ఉన్నారని, యువతరానికి ఆయన ఓ స్ఫూర్తి అంటూ ప్రశంసలు కురిపించారు. సీ పోర్ట్ ఉండడంతో ఏపీకి చాలా పెద్ద ప్లస్ అని, దాన్ని తట్టుకుని తెలంగాణ పెట్టుబడులు సాధించడం టాస్క్ అన్నారు. ఇక ఎవరు అధికారంలో ఉన్న అభివృద్ధి విధానాలను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. కానీ జగన్ అందుకు వ్యతిరేకంగా పని చేశారని గుర్తు చేశారు శ్రీధర్ బాబు.

– **పులిపాక సత్యమూర్తి, సీనియర్ జర్నలిస్ట్**

## రేవంత్ చక్రం తిప్పారా?

మొదటిపేజీ తరువాయి..
ప్రభుత్వానికి తెగేసిచెప్పారు. అప్పటి పరిస్థితులనుబట్టి ప్రభుత్వం కూడా ఫార్మా ఇండస్ట్రీ కోసం చేయాలని అనుకున్న భూసేకరణను రద్దుచేసుకుంటున్నట్లు ప్రకటించింది. అయితే ఫార్మాఇండస్ట్రీకి భూసేకరణ బదులు పారిశ్రామిక వాడకు భూసేకరణనోటిఫికేషన్ జారీచేసింది. పారిశ్రామికవాడకు కూడా తమ భూములిచ్చేదిలేదని రైతులు భీష్మించుకుని కూర్చున్నారు. అయితే తెరవెనుక ఏమైందో? ఏమోగాని నాలుగురోజుల క్రితం లగచర్లలోని కొందరు రైతులు కలక్టర్‌ను కలిశారు. పారిశ్రామికవాడ ఏర్పాటుకు తమభూములను ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నట్లు రాతమూలకంగా రాసిచ్చారు. రైతులతో మాట్లాడి, ఒప్పించి భూములిప్పించే బాధ్యతను మొదట్లో రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి తీసుకున్నారు. రైతులతో సమావేశంలో తిరుపతిరెడ్డి దురుసుగా వ్యవహరించటమే కాకుండా బెదిరింపులకు దిగటంతోనే రైతులు ఎదురుతిరిగారని రేవంత్ కు రిపోర్టందింది. లగచర్ల వివాదాన్ని జాగ్రత్తగా పరిశీలించిన రేవంత్ రైతులను ఒప్పించే బాధ్యతలను బొంరాస్ పేట మండలానికి చెందిన కొందరు సీనియర్ నేతలకు అప్పగించినట్లు సమాచారం. సీనియర్ నేతలు పై గ్రామాల్లోని రైతులతో ప్రత్యేకంగా వారంరోజులు వరుసగా భేటీ అయినట్లు పార్టీవర్గాల సమాచారం. నేతలిచ్చిన హామీలతో రైతులు మెత్తబడి తమ భూములివ్వటానికి రెడీ అయ్యారు. దాంతో సీనియర్ నేతలు రైతులను కలక్టర్ దగ్గరకు తీసుకెళ్ళారు. ఎకరాకు పరిహారంగా రు. 20 లక్షలు, ఎకరాకు 150 చదరపు గజాల ఇంటిస్థలం, ఇందిరమ్మ ఇళ్ళు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేట్లుగా కలక్టర్ చేసిన ప్రతిపాదనకు మెజారిటి రైతులు అంగీకరించారు.

**పారిశ్రామికవాడ ఏర్పాటుకు ఎన్ని ఎకరాలు అవసరం?**

పారిశ్రామికవాడ ఏర్పాటుకు 1177 ఎకరాలు అవసరమని ప్రభుత్వం నోటిఫికేషన్ లో స్పష్టంచేసింది. లగచర్లలో 607 ఎకరాలు సేకరించబోతున్నది ప్రభుత్వం. ఇందులో 497 ఎకరాల పట్టాభూమి, 110 ఎకరాల అసైన్డ్ భూముంది. పోలేపల్లి గ్రామంలో 71.39 ఎకరాల అసైన్డ్ భూమి సేకరించాలి. హకీంపేటలో పట్టాభూమి 146.34 ఎకరాలు, అసైన్డ్ భూమి 351 ఎకరాలను సేకరించాలని ప్రభుత్వం టార్గెట్ గా పెట్టుకున్నది. పోలేపల్లి, హకీంపేట గ్రామాల్లోని కొందరు రైతులు భూసేకరణ ఒప్పందంపై సంతకాలు చేశారు. వివాదానికి కేంద్రంగా నిలిచిన లగచర్ల రైతుల్లో 40 మంది ఒప్పందంపై సంతకాలు చేశారు. మిగిలిన రైతులతో కలక్టర్ చర్చలు జరుపుతున్నారు.

**80శాతం భూములు వచ్చేసినట్లే!**

సంతకాలు చేసిన అసైన్డ్ రైతుల దగ్గర సుమారు 70 ఎకరాలున్నది. మరో 40 ఎకరాలను సేకరించాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టుకుంది. పట్టాభూములున్న రైత- ుల్లో కొందరు ఇప్పుడు కూడా ప్రభుత్వానికి తమ భూములను ఇవ్వటానికి ఒప్పుకోవటంలేదు. అందుకనే వారితో కలక్టర్ ప్రత్యేకంగా చర్చలు జరుపుతున్నారు. ఏదేమైనా ప్రభుత్వం టార్గెట్ గా పెట్టుకున్న భూసేకరణలో ఇప్పటికి 80శాతం భూములు వచ్చేసినట్లే అనుకోవాలి. తాజా పరిణామాలను గమనిస్తే రైతులను ఒప్పించటంలో రేవంత్ తెరవెనుక చక్రంతిప్పారని అర్థమవుతోంది.

## మహాకుంభమేళా విషాదహేల

మొదటిపేజీ తరువాయి..
తరలించారు. అక్కడ పోస్టు మార్టం నిర్వహించిన తరవాత మృతదేహాలను బంధువులకు అప్పగించనున్నారు. తొక్కిసలాట వల్ల 13 అకాడాలు అమృత స్నానం రద్దు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాళ్లు ప్రకటన జారీ చేశారు. త్రివేణి సంగమంలో తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి ఉదయం సుమారు 70 అంబులెన్సులు చేరుకున్నాయి. దాదాపు మూడు గంటల పాటు తరలింపు ప్రక్రియ జరిగింది. అమావాస్య రోజున స్నానం చేయాలన్న ఉద్దేశంతో.. కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. అధికారులు అంచనా ప్రకారం.. ఇప్పటికే 5 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ పరిసరాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు సాయంత్రం వరకు ఆ సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.మౌని అమావాస్య కారణంగా నెలకొన్న రద్దీతో తొక్కిసలాట ఘటన చోటుచేసుకొని పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అనేకమంది గాయపడ్డారు. ఆ భయానక క్షణాలను కొంతమంది ప్రత్యక్ష సాక్షులు మీడియాతో పంచుకున్నారు. విపరీతమైన రద్దీ వల్ల ఎటు వెళ్లాలో తెలియక గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు. చీకట్లో కన్పించని చెత్త బుట్టలు కాళ్లకు తగలడంతో చాలామంది కింద పడిపోయారని పేర్కొన్నారు. 'తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మౌని అమావాస్య నేపథ్యంలో త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు ఒక్కసారిగా భక్తులు బయ- ల్దేరారు. తలపై పెద్దపెద్ద లగేజీలతో భక్తులు తరలివచ్చారు. అయితే, ఎటునుంచి వెళ్లాలి.. ఎక్కడ స్నానమాచరించాలన్న దానిపై ఎవరికీ అవగాహన లేదు. పైగా.. యాత్రికుల కోసం ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఇనుప చెత్త డబ్బాలను ఏర్పాటుచేశారు. చిమ్మచీకట్లో అవి ఎవరికీ కన్పించలేదు. దీంతో వాటికి తగిలి చాలామంది కింద పడిపోయారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. చెత్త డబ్బా తగిలి తాను కూడా కింద పడిపోయాయని, ఎలాగోలా అక్కడినుంచి కుటుంబంతో బయటపడ్డానని చెప్పారు. వేరే భక్తులను కాపాడే క్రమంలో స్వల్పంగా గాయపడినట్లు వివరించారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ.. 'ఈ ప్రాంతం నుంచి బయటకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. దానివల్లే పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. చాలామంది మా కళ్ల ముందే కింద పడిపోయారని తెలిపారు. త్రివేణి సంగమానికి కిలోమీటరు దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. భక్తులంతా సంగమం ప్రధాన ఘాట్ వద్దే స్నానాలు చేసేందుకు యత్నించగా ఆ మార్గంలోని బారికేడ్లు విరిగి తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే, మృతుల సంఖ్యపై యూపీ సర్కారు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. తొక్కిసలాట ఘటనతో త్రివేణి సంగమం వద్ద కొంతసేపు పుణ్య స్నానాలను నిలిపివేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత పునరుద్ధరించారు. మౌని అమావాస్యను పురస్కరించుకొని భక్తులు పెద్దఎత్తున ప్రయాగ్‌రాజ్ కు చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 9 గంటల వరకు దాదాపు 3 కోట్ల మంది పుణ్య స్నానమాచరించినట్లు అధికారులు తెలిపారు. 12 పూర్ణ కుంభమేళాలతో సమానమైన మహా కుంభమేళాను 144 ఏళ్లకోసారి నిర్వహిస్తారు. అందుకే ఈసారి భక్తుల తాకిడి విపరీతంగా ఉంది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు కొనసాగనుంది. ఇప్పటివరకు 20 కోట్ల మందికి పైగా భక్తులు కుంభమేళాను దర్శించుకొని పుణ్య స్నానాలు ఆచరించారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి**

మహాకుంభ్ దుర్ఘటనపై ప్రధాని మోదీ.. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణ సహాయక చర్యలకు ముఖ్యమంత్రి యోగి ఆదేశించారు. ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ ఇప్పటికే మూడుసార్లు యోగితో మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. కుంభమేళా పరిస్థితి పై ప్రధాని మోదీ సమీక్షిస్తూనే ఉన్నారు. తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ప్రధాని ఆదేశించారు. యూపీ ప్రభుత్వ అధికారులతో ఆయన టచ్‌లోనే ఉన్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు చేపట్టాల్సిన చర్యల్ని ఆయన సూచించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా యూపీ సీఎంతో పరిస్థితి గురించి తెలుసుకున్నారు.

## 2 తర్వాతే పంచాయతీ!

మొదటిపేజీ తరువాయి..
ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉంది. ఈ మేరకు ఓటర్ల జాబితాలను సైతం సిద్ధం చేసిన విషయం తెలిసిందే. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయి. దీంతో పల్లెలకు కేంద్రం నుంచి గ్రాంట్లు రావడం లేదు. త్వరగా ఎలక్షన్లు నిర్వహిస్తే కేంద్రం నిధులు వస్తాయి. ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి రిపోర్టు అందితే.. ఆ నివేదికపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై దానిని ఆమోదిస్తుంది. తర్వాత బీసీ గణనకు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఎలాంటి అడ్డంకులు రాకుండా ఉండేందుకు న్యాయనిపుణులతో రివ్యూ చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రకియను ఫిబ్రవరి రెండో వారంలోగా నిర్వహించాలని నెలాఖరులోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. ఫిబ్రవరి 2లోపు డెడికేషన్ కమిషన్ రిపోర్టు ఇవ్వనుంది. రిపోర్టు వచ్చిన తర్వాత మ- రోసారి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఫిబ్రవరిలోనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకుంటారని అంతా భావించారు. కానీ పంచాయతీ ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జన భర్జనకు గురవుతోంది. ఫిబ్రవరి 2 లోపు కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తామని డెడికేషన్ కమిషన్ ప్రభుత్వానికి తెలిపింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 2 తరువాత మరోసారి సమావేశమై పంచాయతీ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. రిజర్వేషన్లపై పాత పద్ధతిలోనే వెళ్లాలా లేక న్యాయ స్థానాలలో పెంచుకునే అవకాశం పొందాలా అనేదానిపై సర్కార్ తర్జన భర్జనకు గురవుతోంది. న్యాయ నిపుణుల సలహా మేరకు ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో ఎలక్షన్స్ నిర్వహిస్తామని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు.

## మోగిన మండలి ఎన్నికల నగారా

మొదటిపేజీ తరువాయి..
ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణాలో వరంగల్ -ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇది ఇలా ఉంటే మెదక్ - నిజామాబాద్- ఆదిలాబాద్ - కరీంనగర్ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి ప్రస్తుతంజీవన్ రెడ్డి(కాంగ్రెస్), మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ టీచర్ స్థానం నుంచి కూర రఘోత్తం రెడ్డి, వరంగల్ -ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ స్థానం నుంచి అలుగుబెల్లి నర్సిరెడ్డి కొనసాగుతున్న నేపథ్యం.
ఈ ముగ్గురి పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగియనుంది.
దీంతో ఈ మూడు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

**ఏపీలోనూ మూడు స్థానాలకు ఎన్నికలు**

ఏపీలో ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.

**ఎన్నికల షెడ్యూల్ ప్రకారం**

నోటిఫికేషన్ విడుదల ఫిబ్రవరి 3 న, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఫిబ్రవరి 10 , నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి11నామినేషన్ల ఉపసంహరణ కు చివరి తేదీ ఫిబ్రవరి 13, పోలింగ్ ఫిబ్రవరి 27 (ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు)ఓట్ల లెక్కింపు మార్చి 3 న నిర్వహించటం జరుగుతుందని ఎన్నికల కమీషన్ ప్రకటించింది.






## ఇస్రోకు వందనం

- వందో రాకెట్ ప్రయోగం విజయవంతం
- నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ రాకెట్-15
- హర్షాతిరేకం వ్యక్తం చేసిన ఇస్రో ఉద్యోగులు

**నీలగిరివార్త - స్టేట్‌బ్యూరో :**
ఇస్రో వందో ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరి కోటలోని షార్ నుంచి జీఎస్ఎల్వీ రాకెట్-15 నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని రోదసిలోకి తీసుకెళ్లింది. భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపె ట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్‌వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగనతల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకో వచ్చని ఇస్రో తెలిపింది. భారత్ తన మొదటి పెద్ద ఉపగ్రహాన్ని 1970, ఆగస్టు 10న శ్రీహరికోట నుంచి ప్రయోగించింది. ఇస్రో 99 ప్రయోగాలు చేయడానికి 46 ఏండ్ల సుదీర్ఘ కాలం పట్టింది. ఇప్పటివరకు ఇస్రో సాధించిన ప్రగతి వెనుక పలు తరాల శాస్త్రవేత్తల కృషి ఉన్నదని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం సంచాలకులు రాజరాజన్ మంగళవారం మీడియాకు తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించు కుంటూ అత్యుత్తమ అంతరిక్ష సంస్థగా ఎదిగిన ఇస్రో భారత అంతరిక్ష చరిత్రలో మరో మైలురాయిని సాధించింది. ఇస్రో తన వందో ప్రయోగాన్ని బుధవారం ఉదయం ప్రయోగించింది. శ్రీహరికోట సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ఉదయం 6-23 గంటలకు రాకెట్‌ని ప్రయోగించింది. రెండవ లాంచ్ ప్యాడ్ నుంచి రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. ఇస్రో అభివృద్ధి చేసిన నావిగేషన్ ఉపగ్రహాన్ని రాకెట్ నింగిలోకి మోసుకెళ్లింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఆర్బిట్‌లో ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇస్రోకి ఇది వందవ రాకెట్ ప్రయోగం. కాగా డాక్టర్ నారాయణన్ ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక ఇది మొదటి ప్రయోగం. కాగా ఈ ప్రయోగం విజయవంతమైంది.

## మొదటి విడతలో 72వేల ఇళ్లు

మొదటిపేజీ తరువాయి..
యాప్ ద్వారా సర్వే చేసినట్లు మంత్రి వివరించారు. మొబైల్ యాప్ సర్వే వివరాలను క్లౌడ్ ఆధారిత ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో సరిపోల్చి.. అనర్హులను గుర్తించాలని అధికారులకు సూచించారు. లబ్దిదారులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## అర్హులందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

**సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ**

**హైదరాబాద్- నీలగిరివార్త :**
రాష్ట్రంలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇళ్లు, రేషన్ కార్డులను అర్హులందరికీ అందించకపోవడం దారు- ణమని కేంద్రవ మంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 70లక్షల మంది రైతులుంటే.. ఇప్పటివరకు 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయలేదని చెప్పారు. 10 లక్షల మంది వ్యవసాయ కూలీలుంటే నేటికీ 9 లక్షల 80 వేల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు ఎందుకు వేయడంలేదని ప్రశ్నించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంజయ్ లేఖ రాశారు.'40 లక్షల కొత్త రేషన్ కార్డులిస్తామని 42,267 మందిని మాత్రమే గుర్తించడం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలు అర్హులైనప్పటికీ, నేటికీ ఒక్కరంటే ఒక్కరికి కూడా ఇంటిని నిర్మించకపోవడం సిగ్గుచేటు. ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర బ్జడెట్‌లో రూ.7 వేల కోట్లకుపైగా కేటాయింపులు చేసినా.. నయాపైసా ఖర్చు చేయకపోవడం దారుణం. ముఖ్యమంత్రే ఇచ్చిన హామీలనే అమలు చేయలేకపోతే.. మీ నేతృత్వంలో పనిచేసే అధికారులు ఏ విధంగా జవాబుదారీతనంతో పనిచేయగలరు?. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర సర్కార్ విఫలమైంది. ఇకనైనా అర్హులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇళ్లను అందించాలి' అని లేఖలో బండి సంజయ్ డిమాండ్ చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB- LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
గురువారం 30-1-2025




# చిరుధాన్యాల వల్ల మద్దతు ధర, మంచి ఆరోగ్యం.. ఏ ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు



**మార్కాపురం, జనవరి 29, నీలగిరి వార్త:**
బుధవారం కొండేపల్లి, భూపతిపల్లి గ్రామాల యందు మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు గారి అధ్యక్షతన పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వరిగ, మిరప పంటల్లో రైతులు చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి తెలిపారు. తదుపరి కొండేపల్లి, భూపతిపల్లి గ్రామాల యందు గ్రామసభలు నిర్వహించి, రాబోయే తొలకరి తరువాత పచ్చిరొట్ట పైర్లు అయిన జీలుగ, జనుమ, పిల్లిపేసర వంటి పైర్లు వేసుకోవడం ద్వారా భూమిలో పోషకాల విలువలు పెరుగుతాయని తెలిపారు. అలాగే ప్రస్తుతం చిరుధాన్యాల వలన మంచి ఆరోగ్యంతో పాటు, వాటికి మద్దతు ధర కూడా పెరుగుతుందని, దీని వలన రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం లభిస్తున్న దని తెలిపారు. కావున రైతులు చిరుధాన్యాలు అయిన సజ్జలు, కొర్రలు, రాగులు, వరిగలు వంటి పంటలను సాగుచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేపల్లి, భూపతిపల్లి గ్రామాల రైతుసేవాకేంద్రాల సిబ్బంది హైమావతి, రమణి మరియు ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కిడ్నీ ఇన్ ఫెక్షన్ బాధితునికి ఆర్థిక సహాయం అందించిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ



**మార్కాపురం జనవరి 29, నీలగిరి వార్త :**
బుధవారం మానవత స్వచ్ఛంద సేవ సంస్థ మార్కాపురం, వడ్డే బజార్లో నివసిస్తూ ఆటో డ్రైవర్ గా పని చేస్తూ జీవనం, సాగిస్తున్న లింగాల నాగరాజు అనే వ్యక్తి కిడ్నీ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ గుంటూరు వైద్యశాల లో చికిత్స పొందుతూ ఉన్నాడు. అతని వైద్య ఖర్చుల నిమిత్తం మానవతా ఫౌండర్ ఎన్ రామచంద్రారెడ్డి, జిల్లా మానవతా శాఖ, కనిగిరి మానవతా శాఖ మార్కాపురం సహకారంతో 46500/- రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా చొరవ చూపిన మానవతా జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసరావు మానవతా శాఖ తరపున కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాం. ఈ రోజు జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి , అధ్యక్షులు ఎలిసెట్టి చలమయ్య, సెక్రటరీ గుంటక చెన్నా రెడ్డి ,డైరెక్టర్ బోర్డ్ మెంబెర్స్ పి వి కృష్ణా రావు ,ఆర్ కే జె నరసింహం ,కే చెన్న కృష్ణ ,పి శైలజ అతనికి డబ్బులు అందజేసి మానవత తో పరామర్శించి అతనికి సహాయం అందజేయటం జరిగింది.

# మార్కాపురం సబ్ జైలును సందర్శించిన డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి కే శ్యాం బాబు



**మార్కాపురం, జనవరి 29, నీలగిరి వార్త :**
బుధవారం స్థానిక మార్కాపురం పట్టణం లోని సబ్ జైలు ను జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కే శ్యాం బాబు సందర్శించారు.ఈ సందర్భంగా జైలులో ఉన్న ఖైదీలను సందర్శించి వారికీ అందుతున్న భోజనం, వసతి, పారిశుధ్య పరిస్థితి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలు ఎవరైనా తమ తరపున వాదించటానికి న్యాయవాదిని సమాకుర్చుకోలేకపోతె అటువంటివారు మార్కాపురం మండల న్యాయ సేవా అధికార సంస్థ వారిని ఆశ్రయించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్యానల్ లాయర్ కడియం రామయ్య,న్యాయ సేవా సహాయకుడు షేక్ భాష,ఇన్ ఛార్జ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మల్యాలపల్లి, బద్రిపల్లి గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి

## ఎన్టీపీసీ స్టేజ్ -2 ప్లాంట్ విస్తరణలో ప్రభావిత ప్రాంతాల ప్రజల సమస్యలు పరిష్కరించాలి

## మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :జనవరి 29:**
ఎన్టీపీసీ స్టేజ్ -2 ప్లాంట్ విస్తరణలో ప్రభావిత ప్రాంతాల ప్రజల సమస్యలు పరిష్కరించాలని, స్థానికులకు ఉద్యోగ అవకా శాలు కల్పించాలని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ కోరారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వినతి పత్రం అందించారు. అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ ఎన్టీపీసీ ప్రాజెక్టు ఏర్పాటు కోసం గతంలో 10 వేల ఎకరాలు సేకరించిందని మళ్ళీ 600 ఎకరాలు భూసేకరణ చేస్తున్నదన్నారు.గత పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు ఇప్పుడు తేడా ఉందని చెప్పారు. ప్రజాభిప్రాయ సేకరణ అంటే ప్రజల నుండి అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. ప్రభావిత ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించాలి అని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. మల్యాలపల్లి,బద్రిపల్లియాష్ ప్లాంట్‌తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిం చాలన్నారు. పోలీస్ కమిషనరేట్ పక్కన ఖాళీ స్థలం లో ప్రభావిత గ్రామాల ప్రజలను తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్ నారాయణదాసు మారుతి, నూతి తిరుపతి, ఇరుగురాళ్ల శ్రావణ్, వడ్లకొండ మహేందర్ పాల్గొన్నారు.

# ప్రజల ఇబ్బందులు తీర్చడానికే "మన ఊరు -మన ఎమ్మెల్యే " కార్యక్రమం

## - మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి



**మార్కాపూర్. జనవరి 29,నిలగిరి వార్త :**
బుధవారంమార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని 9 వ వార్డులో "మన ఊరు -మన ఎమ్మెల్యే" కార్యక్రమంలో పాల్గొని వార్డులో ప్రజల ఇబ్బందులు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వార్డులోపర్యటిస్తున్నప్పుడు ప్రజలు వార్డ్ లో డ్రైనేజ్ సమస్య అధికంగా ఉందని, చెరువును కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసి ఇల్లు నిర్మించారని దానితో చెరువు కట్టపై నడవడానికి కూడా వీలు లేకుండా పోయిందని, ఆర్టీసీ బస్టాండ్ లోని మరుగుదొడ్ల వ్యర్థాలు రోడ్లపైకి వస్తున్నాయని ప్రజలు గౌరవ శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకు వచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ రోడ్లు ఒక రోడ్డుపై మళ్ళీ లేయర్ వేయడంతో సిమెంట్ రోడ్డు ఎత్తు పెరిగి మురుగు కాలువల్లో ప్రవహించకుండా ఆగిపోతుందని ఈ సమస్యనుఅధికారులతోచర్చించి త్వరలోనే పరిష్కారం చూపుతానని అన్నారు. చెరువు కట్టను కొంతమంది కబ్జా చేసి ఇల్లు నిర్మించారని దానితో చెరువు కట్టపై నడవడానికి వీలు లేకుండా పోయిందని త్వరలోనే దీనిపై ఎంక్వయిరీ చేసి సమస్యకు పరిష్కారం చూపిస్తాననిమాట ఇచ్చారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి మరుగుదొడ్ల నుంచి వ్యర్థాలు రోడ్లపైకి రాకుండా పటిష్టమైన సెప్టిక్ ట్యాంకులను ఏర్పాటు చేయిస్తానని అన్నారు . ప్రజలు నా దగ్గరకు ఎప్పుడైనా రావచ్చునని ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తెలుగుదేశంనాయకులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి సన్నిధిలో ఫిబ్రవరి 4వ తేదీన జరగబోయే శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి రథసప్తమి వేడుకల గోడ పోస్టర్ ను పాంప్లెట్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగామాట్లాడుతూ ఎవరెవరి నాలుగో తేదీన జరగబోయే రథసప్తమి వేడుకలను రథసప్తమి కమిటీ ఆధ్వర్యంలో గతంలో కన్నా విన్నుతంగా, మిన్నగా వేడుకలను నిర్వహిస్తామని, ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# అత్యంత కాలుష్య పరిశ్రమలలో అదాని సిమెంట్

## పరిశ్రమ ఒకటి...సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్

## సూర్యాపేట జిల్లా ప్రజల పాలిట శాపంగా మారిన అదాని సిమెంట్ పరిశ్రమ కాలుష్యం





**నీలగిరి వార్త పాలకీడు**
సిమెంట్ పరిశ్రమ యొక్క కాలుష్య కారకాలు గాలి,నీరు మరియు భూమిపై ప్రతికూల ప్రభావాలను ఉత్పత్తి చేస్తాయి సిమెంట్ పరిశ్రమ అనేక పర్యావరణ కాలుష్య సమస్యలకు కారణమవుతోంది.భారతదేశంలోని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ జాబితా చేసిన 17 అత్యంత కాలుష్య పరిశ్రమలలో సిమెంట్ పరిశ్రమ ఒకటి.సిమెంట్ ప్లాంట్ల చుట్టూ ఉన్న ప్రాంతాలలో జరిగిన జియో ఎన్విరాన్ మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ ప్రకారం ఓవర్‌బర్డెన్ మెటీరియల్ డంపింగ్, దుమ్ము కాలుష్యం మరియు సున్నపురాయి తవ్వకం మరియు సిమెంట్ తయారీ యొక్క వివిధ దశలు గాలి, నీరు, నేల, భూమి మరియు వృక్షసంపదపై ప్రమాదకర పర్యావరణ మానసిక ప్రభావాలను కలిగిస్తాయి.నల్లగొండ జిల్లా వాడపల్లి మండలం గణేష్ పహాడ్ గ్రామంలోని అదాని సిమెంట్ ఫ్యాక్టరీ నుండి విడుదయ్యే కాలుష్యం సూర్యాపేట జిల్లా ప్రజల పాలిట శాపంగా మారింది. ఈ ఫ్యాక్టరీ నుండి విడుదలయ్యే విషపూరిత పొగ, బూడిద, దుమ్ము తదితర వ్యర్థాలతో ఈ ప్రాంత ప్రజలు కాలుష్యపు కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని శూన్యపహాడ్, మహంకాళిగూడెం, రావిపాడు, జాన్ పహాడ్ గ్రామం మరియు దర్గా పరిసర ప్రాంత ప్రజలకు శాపంలా మారిందని వాపోతున్నారు. పరిశ్రమ నుండి వచ్చే కాలుష్యంతో పాటు భారీ వాహనాల రాకపోకల వల్ల ఏర్పడే సిమెంటు దుమ్ముతో పంట పొలాలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెన్నా సిమెంట్ ఇండస్ట్రియల్ నల్గొండ జిల్లా కింద ఉందని పక్కనే ఉన్న సూర్యపేట జిల్లా కింద ఉన్న గ్రామాలకు మాత్రం పెన్నా సిమెంట్ పరిశ్రమ గ్రామాల డెవలప్మెంట్ నిధులు కేటాయించకపోవడంతో ఫ్యాక్టరీ నుండి వెలువడే కాలుష్యం దుమ్ము ధూళితో తమ ప్రాంతాలు నష్టపోతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు గత కొంతకాలంగా చిమ్నీ నుండి వెలువడే పొగతో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. తాజాగా పెన్నా సిమెంట్ ఇండస్ట్రియల్ లిమిటెడ్ పరిశ్రమను అదాని గ్రూప్ అనుబంధ సంస్థ కొనుగోలు చేసింది. ఇప్పటికైనా పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీ పరిసర గ్రామాలైన సూర్యాపేట జిల్లా గ్రామాలకు విలేజ్ డెవలప్మెంట్ నిధులు కేటాయించి పరిశ్రమల ద్వారా సేవలందించాలని స్థానికులు కోరుతున్నారు. గత కొంతకాలంగా వెలువడే పొగపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్లనే అధిక రోడ్డు ప్రమాదాలు : ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్

## రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**నీలగిరి వార్త,పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :జనవరి 29:**
రోడ్ భద్రత మాషోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ కేంద్రం లోని ఐటిఐ కళాశాల ఆవరణలో ఆటో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం ఐటిఐ కళాశాల,బస్ స్టాండ్, కమాన్ చౌరస్తా నుండి, కలెక్టరేట్ అక్కడ నుండి ఆర్ టీ ఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల, సైనేజ్‌ల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని డ్రైవర్లకు సూచించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెలుగాలని, ప్రమాదాల నివారణకు సహకరిస్తూ ప్రమాదరహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని సీఐ కోరారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని, రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని సూచించారు. ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకునే సమయంలో, దింపే సమయంలో రోడ్డు పక్కన ఆపాలని, తద్వారా ప్రయాణికుల భద్రత లక్ష్యంగా మన్ననలు పొందాలని సూచించారు. ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపకుండా ఆటో స్టాండ్ లలో మాత్రమే నిలపాలని కోరారు. వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ పై శ్రద్ధ వహించాలని, అలా కాకుండా భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చి ప్రయాణికులకు అసౌకర్యం కల్పించవద్దని కోరారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ లో మాట్లాడకూడదని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సామజిక బాధ్యత గా క్షతగాత్రులను దగ్గర లో ఉన్న ఆస్పత్రికి తరలిస్తే వారిని బతికించుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, జిల్లా రవాణా అధికారి రంగా రావు,ఏఎంవిఐ మధు మరియు సిబ్బంది, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు బొంకూరి నర్సయ్య, తహేర్, అజ్గర్, రెడ్డి మరియు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులలో కూలీల సంఖ్య పెంచాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
గ్రామాలలో చేపట్టే ఉపాధిహామీ పనులలో కూలీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఉపాధి హామీ పథకం, నర్సరీలు, మరుగుదొడ్లు, ప్రాపర్టీ పన్ను, త్రాగునీరు, సి.సి.చార్జీలు తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతీ కూలీ కి పనులు కల్పించాలని అన్నారు. నర్సరీల్లో నాటిన వివిధ విత్తనాలు మొలకెత్తేలా వాటరింగ్ ప్రతీ రోజూ నిర్వహించాలని తెలిపారు. నిరుపేద లకు మంజూరు చేసిన మరుగుదొడ్లను నిర్మించాలని తెలిపారు. గ్రామాల్లో ఆస్తిపన్ను వసూళ్లు చేయాలని అన్నారు. ఇప్పటివరకు 70 శాతం వసూలు చేయడం జరిగిందని, మిగతా పెండింగ్ వచ్చే నెల 15 లోగా పూర్తిచేయాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో వచ్చే వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వాటర్ సోర్స్ లను ముందే ఏర్పాటు చేసుకోవాలని, అవసరం మేరకు ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేయాలనీ సూచించారు. పెండింగులో ఉన్న సి. సి. చార్జీలు చెల్లింపులు చేసే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం సేకరణ లో రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్నామని తెలిపారు. గత మూడు, నాలుగు నెలల నుండి జిల్లా యంత్రాంగం ప్రభుత్వ కార్యక్రమాల్లో నిమగ్నం అయ్యారని తెలుపుచు, ఇదే స్ఫూర్తితో మున్ముందు పనిచేసి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి,అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి , ఆర్డీఓలు రంగనాథ్ రావు, ప్రభాకర్, జడ్పీ సీఈవో చందర్, సి.పి.ఒ. రాజారాం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఎస్సీ కార్పొరేషన్ దయానంద్,జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఎ.పి.ఒ. లు ,తదితరులు పాల్గొన్నారు.

# చెన్నాయిపల్లి తాజా మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో: జనవరి 29:

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండలం చేన్నాయపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బండారి శివులు తల్లి చనిపోయిన విషయం తెలుసుకొని బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులడు రాజు పూలపల్లి యాదగిరి యాదవ్, మండల నాయకులు మండల నాయకులు తోట రమేష్ గోండ స్వామి యాదవ్, సత్యనారాయణ రమేష్ నెల్లూరు వెంకటేశం మల్లేశం భూమయ్య నాగరాజు, పోతరాజు రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



నీలగిరి వార్త ప్రతినిధి

కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అహంకార పూరిత మాటల్ని హుస్నాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య ఖండించారు. ఎల్కతుర్తి మాజీ దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలు చేసి ఈ దేశానికి సేవలందించిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీనీ ఉగ్రవాదితో పోల్చడంపై బండి సంజయ్ వ్యాఖ్యలను యువజన కాంగ్రెస్ నియోజకవర్గ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని కేంద్ర మంత్రి స్థాయిలో ఉండి మాట్లాడటం నీతిమాలిన చర్య అని ఐ వై సి పక్షాన హెచ్చరిస్తున్నామని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డు ఫోటో ఉంటే మీకు ఇల్లు ఇవ్వమని చెప్పడం ఒక దుర్మార్గమైన చర్యగా మేము భావిస్తున్నామని అలాగే ఇందిరమ్మ ఇండ్లు పథకంలో 100 లో 85 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు అయితే మీ బిజెపి ప్రభుత్వం 15 శాతం వాటా ఇస్తే మీ, ప్రభుత్వం నువ్వు ఏ విధంగా మాట్లాడుతున్నావో తెలుసుకొని మాట్లాడాలని అలాగే ప్రజా యుద్ధ నౌక గద్దర్ పైన నక్సలైట్ హంతకుడు బిజెపి భావజాలం లేని వ్యక్తికి మేము ఎలా అవార్డులు ఇస్తామని మీడియా వేదికగా అనడం జరిగిందని తెలిపారు, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదివినప్పటికీ విదేశాలలో ఉద్యోగం చేసే బంగారు జీవితాన్ని గడిపే ఆకాశం ఉన్నప్పటికీ పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల కోసం తన గళంతో ప్రజలను చైతన్యం చేసి తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో ముఖ్య భూమికను పోషించారు అలాంటి వాగ్గేయకారుడైన గద్దర్ నీ అవహేళన చేయడం ఏమాత్రం సరి కాదని మీరిచ్చే అవార్డులు రివార్డులు గద్దర్ లాంటి గొప్ప వ్యక్తికి అవసరం లేదని వారు తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల హృదయాలలో ఉన్నాడని కొనియాడారు, ఇకనైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని నడుచుకోవాలని బండి సంజయ్ కి సూచించారు తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర హెూం సహాయ మంత్రిగా ఉన్న నీవు రాష్ట్రానికి ఏమి నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఆదరణను ఓర్వలేక అవకులు చవాకులు మాట్లాడుతూ నీ అర్థం పర్థం లేని మాటలతో తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నావని ఇలాగే కొనసాగితే బండి సంజయ్ నిన్ను రాబోయే రోజులలో రోడ్లమీద తిరగనియం ఖబర్దార్ అని ఎక్కడికక్కడే సంజయ్ ని అడ్డుకుంటామని యువజన కాంగ్రెస్ తరపున హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో మండ సుమన్ యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా కార్యదర్శి సిద్దిపేట యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు సంధ్య ప్రశాంత్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఈరా బీమ్ రాజ్ ఎర్రోళ్ల రాజేష్ తడుగుల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపల్లిలో మొదలైన మాఘమాసం జాతర



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మాఘ మాసం జాతర రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి సీతారాముల సన్నిధిలో కనుల పండుగగా జరుగుతుందని అర్చకులు కృష్ణ తెలిపారు. ప్రతి ఒక్కరూ బాగా అమావాస్య రోజు భక్తిశ్రద్ధలతో పుణ్యస్నానాలు ఆచరించి సీతారాములను దర్శించుకోవడం ద్వారా సకల శుభాలు కలుగుతాయన్నారు ప్రతి సంవత్సరం మాఘ మాస జాతర అత్యంత వైభవంగా జరుగుతుందని వెల్లడించారు వేములవాడ రాజన్న ఆలయ ఈవో కె.వినోద్ రెడ్డి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ముందుగా కొనరావుపేట ఎమ్మార్వో కుటుంబ సమేతంగా వచ్చి సన్నిధిలో జాతర ప్రారంభ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. క్యూలైన్ల లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా ఆలయ ధికారులు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు ఆలయ ఏఈఓ లు గుట్ట శ్రావణ్ బ్రాహ్మణ గారి శ్రీనివాస్ డి ఈ మైపాల్ రెడ్డి ఏఈ రామకృష్ణారావు ఆలయ పర్యవేక్షకులు వెంకటప్రసాద్ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్ పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లోంక వీరాంజనేయ స్వామి జాతర మహెూత్సవంలో పాల్గొన్న రూరల్ కాంగ్రెస్ నాయకులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామం లోని లొంక వీరాంజనేయ స్వామి ఆలయంలో మాఘ అమావాస్య సందర్భంగా నిర్వహించిన జాతర మహెూత్సవంలో రూరల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రూరల్ మండల అధ్యక్షుడు వంగపల్లి మల్లేశం బండ శ్రీనివాస్ వెలిచాల మల్లేశం లింగంపల్లి మనోహర్ అశీల శేఖర్ రంగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు...

# మృతుడి కుటుంబానికి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా చెక్కు అందజేత

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కేడిసిసి బ్యాంక్ నందు ప్రధానమంత్రి జీవనజ్యోతి రు.2,00,000 భీమా చెక్కును నామినీకి బ్యాంకు డైరెక్టర్ విశాల సహకార సంఘం అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ మరియు బ్యాంక్ మేనేజర్ మంద స్రవంతి తో కలిసి అందజేసినారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం మరణించిన చింతలపల్లి గ్రామానికి చెందిన హింగె అశోక్ కే డి సి సి బ్యాంకులో ఖాతాదారుడుగా ఉండి ప్రధానమంత్రి జీవనజ్యోతి ఇన్సూరెన్స్ చేసి ఉన్నందున ఖాతాదారుడు మరణించడం వలన అతని భార్య అయిన నామినిగా ఉన్నందున హింగే పద్మకి రెండు లక్షల రూపాయల చెక్కును అందజేసినారు ఇది వారి కుటుంబానికి ఎంతో కొంత సహకారంగా ఉంటుందని తెలియజేశారు. కావున బ్యాంకు ఖాతాదారులు ప్రతి ఒక్కరు తప్పకుండా బీమా పథకం అయినా ప్రధానమంత్రి జీవనజ్యోతి మరియు సురక్ష బీమా యోజన పథకానికి 456 రూపాయలు చెల్లించి ఇన్సూరెన్స్ చేయించుకోగలరు అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ మంద స్రవంతి ఫీల్డ్ ఆఫీసర్ మోడం ప్రవీణ్ మరియు బ్యాంక్ అధికారులు ఖాతాదారులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

## జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాహుల్ రాజ్

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 29:



మెదక్ పట్టణంలో మహిళా స్త్రీ శిశు,దివ్యాంగుల వయోవృ ద్ధుల సంక్షేమ శాఖ,జిల్లా గ్రామీణ అభివృద్ధి,వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో బుధవారం టీఎన్జీవో భవనంలో ఏర్పాటుచేసిన దివ్యాంగుల కొరకు ఉచిత బ్యాటరీ ట్రైసైకిల్ ఎంపిక మరియు కృత్రిమ అవయవాల కొలతల శిబిరము జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ముందుగా వైద్య శిబిరాన్ని సందర్శించి దివ్యాంగుల వైకల్యానికి అనుగుణంగా వివిధ పరికరాల పంపిణీకి ముందుకు వచ్చిన అలీమ్ కో స్వచ్ఛంద సంస్థ సేవలను కొనియాడారు. దివ్యాంగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని నేనున్నానంటూ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చే విధంగా చర్య తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు అలిమ్ కో స్వచ్ఛంద సంస్థ దివ్యాంగుల వైకల్యాలు బట్టి వారికి వివిధ పరికరాలు అందించడం కొరకు ముందుకు రావడం జరిగింది అన్నారు. దివ్యాంగుల వైకల్యాలను ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వారికి అనుకూలంగా పరికరాలు అందించేందుకు దరఖాస్తుల స్వీకరించడం జరిగిందని వివరించారు వినికిడి లోపం, ఆర్టిఫిషియల్ లింబ్స్,వీల్ చైర్స్ బ్యాటరీ సైకిల్స్ ఈ పరికరాల పంపిణీకి ప్రతిపాదన సిద్ధం చేసి దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ దివ్యాంగుల వైకల్యాల పరికరాలను శిబిరాలు జిల్లాలో రేపు రామాయణపేటలో ఎల్లుండి నర్సాపూర్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు మానసిక లోపం కలిగిన దివ్యాంగులను గుర్తించి దానికి అనుగుణంగా చికిత్స అందిస్తామన్నారు. ఈ శిబిరంలో 110 దరఖాస్తులు సమర్పించారన్నారు. దివ్యాంగులు సమాజంలో ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని,అన్ని రంగాల్లో నిష్ణాతులుగా రాణించాలని ఆకాంక్షించారు. దివ్యాంగుల పరికరాల కృత్రిమ అవయవాల కొలతల శిబిరాలను ఉపయోగించుకుని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత డీ డబ్ల్యూ హైమావతి,డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, ఆర్టిఫిషియల్ లింబ్ మన్ ఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఆలింకో) స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రసన్న కుమార్,రాజబాబు, సురేంద్ర,గుండె సంబంధిత వైద్యులు డాక్టర్ సురేందర్, ఇతర ప్రభుత్వ వైద్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సెక్రటరీల పనితీరు చాలా సంతోషం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 29:



మెదక్ జిల్లాలోని అన్ని మండలాల గ్రామపంచాయతీల అభివృద్ధిలోపంచాయతీ సెక్రెటరీల పనితీరు కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో డివిజనల్, మండల స్థాయి పంచాయతీ అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామాలలో ప్రతిరోజు నిర్వహించే శానిటేషన్,హౌస్ టాక్స్ కలెక్షన్,గ్రామపంచా యతీ ఇన్స్పెక్షన్లు, ట్రేడ్ లైసెన్స్,సెల్ టవర్ లైసెన్స్,ఇంటి పరిమిషన్లు, మల్టీపర్పస్ వర్కర్స్ శాలరీలు సంబంధిత అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది అన్నారు.

పంచాయతీ సెక్రటరీలు సంక్షేమ పథకాలు అమలులో వారి పనితీరు హర్షనీయమని, ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత, మురుగు కాలవలు, రోడ్లు,పరిశుభ్రంగా ఉంచడంతో పాటు,తడి చెత్త పొడి చెత్త ట్రాక్టర్ ద్వారా కలెక్ట్ చేయడం సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సంక్షేమ పథకాల ఆన్లైన్ డేటా ఎంట్రీలో 100% పురోగతి సాధించాలని చెప్పడం జరిగిందని పంచాయతీ సెక్రటరీలు విధుల యందు సమయపాలన పాటించాలని ఉదయం 9 గంటల కల్లా కార్యాలయాలకు హాజరై ప్రజలకు అందుబాటు లో ఉండాలని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడంతో పాటు,వీధి దీపాలను తప్పనిసరిగా వెలిగే విధంగా చూడాలని,ప్రభుత్వ నిబంధనలకు లోబడి, ఎటువంటి ఒత్తిడిలకు లోను కాకుండా పారదర్శక సేవలు అందించాలని సూచించారు. గ్రామాలు స్వచ్ఛతకు నిలయాలుగా మారాలని పంచాయతీ సెక్రటరీల పనితీరుతోనే అది సాధ్యపడు తుందని కలెక్టర్ హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, డివిజనల్ స్థాయి పంచాయతీ అధికారి సురేష్ డి ఎల్ పి ఓ.నర్సాపూర్ సాయిబాబా,తూప్రాన్ యాదయ్య అన్ని మండలాల ఎంపీఓలు,పంచాయతీ సెక్రటరీలు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో మెదక్ జిల్లాను అత్యుత్తమ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక తేవడం అభినందనీయం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 29:



మెదక్ జిల్లాను క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ శాఖల ఉద్యోగులను కొనియాడారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యా, వ్యవసాయం, పంచాయతీ విభాగాల ఉద్యోగులను శాలువాలతో కలెక్టర్ సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యువజన మరియు క్రీడాశాఖ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ (ఏఐసిఎస్) ఉద్యోగుల క్రీడా పోటీలలో భాగంగా ఈనెల 24,25 తేదీలలో హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో మన జిల్లా తరఫున 20 మంది క్రీడాకారులు వివిధ క్రీడా పోటీలలో పాల్గొనడం జరిగిందని అందులో నలుగురు వివిధ శాఖల్లో పని చేస్తూ పోటీల్లో పాల్గొని క్రీడాకారులు జాతీయస్థాయికి ఎంపికయ్యారని అన్నారు. ప్రతి ఏటా ప్రభుత్వం ఉద్యోగులకు క్రీడలు నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు ప్రభుత్వమే అన్ని ఖర్చులు భరించి క్రీడాకారులను పంపడం జరుగుతుందన్నారు.

వీరందరూ కూడా ఫిబ్రవరి నెల మొదటి వారంలో ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని వివరించారు. ఉద్యోగులు శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే విధినిర్వహణలో చురుకుగా పనిచేస్తారు. ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. ఉద్యోగుల ఎంపిక పట్ల ఆయా శాఖల అధికారుల ను అభినందించారు. అనంతరం జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారులను శాలువాలతో సన్మానించారు. 1).సతీష్ - మండల పంచాయతీ అధికారి(ఎం పి ఓ) తూప్రాన్- క్యారమ్స్. 2) రాజశేఖర్ గౌడ్ -అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ (%ూజుూ%) - 400 మీటర్ల పరుగు. 3)శ్వేతా కుమారి పి.డి.విద్యాశాఖ -హాకీ క్రీడ. 4)శారద పి.డి బి విద్యాశాఖ-హాకీ క్రీడ. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం.నగేష్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి నాగరాజు, జిల్లా అగ్రికల్చరల్ అధికారి వినయ్ కుమార్ లు పాల్గొన్నారు.



# ఎస్సైని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండలానికి నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఏ ప్రవీణ్ కుమార్ ను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర రమేష్ మాదిగ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బొంకురి కార్తీక్ మాదిగ మండల కార్యదర్శి ఎల్తూరి సూర్య మాదిగ ఈర సుమన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో అవినీతి

## ఝాన్సీ లింగాపూర్ గ్రామస్తుల ఆరోపణ



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 29:

మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనుల్లో అవినీతి జరిగిందని స్థానిక యువకులు ఆరోపించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద యువకులు మాట్లాడుతూ గ్రామంలో జరిగిన ఉపాధి హామీ గ్రామ సభలో అవినీతి బట్టబయలు ఏందన్నారు. ఎంతోమంది గ్రామంలో లేని వారి పేరున ఉపాధి హామీ పనులు చేసినట్టు రికార్డులు నమోదు చేశారని, గ్రామంలో ఉండి పని చేసిన వారికి డబ్బులు ఇవ్వలేదని గ్రామ యువకులు ఆరోపించారు.

# బీసీ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన షబ్బీర్ అలీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

బీసీ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరిన చేసిన బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో సంఘాలు బలోపేతం కావాలి అని ఆయన సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,యువజన సంఘం అధ్యక్షులు ఐరెని సందీప్,జిల్లా ఉపాధ్యక్షులు మోహణాచారి,విఠల్, మాజీ కౌన్సిలర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# టూ వీలర్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లాలో రవాణా శాఖ ప్రమాదాల సంఖ్యను తగ్గించే లక్ష్యంతో, కళాబృందం ఆధ్వర్యంలో ఆర్ టి ఏ కామారెడ్డి ఆఫీస్ నందు జాతీయ రహదారి భద్రత మాసోత్సవలలో భాగంగా అర్జిదారులను ఉద్దేశించి జిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి ప్రసంగిస్తు హెల్మెట్ దారణ, సీట్ బెల్ట్ అవష్యకతను వివరించారు. ఈ అవగాహనా కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాస్ మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు. వేరొక కార్యక్రమంలో భాగంగా సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ అఫ్రోజుద్దీన్ దోమకొండ క్రాస్ రోడ్ నందు బైక్ ర్యాలీ ద్వారా హెల్మెట్ అవశ్యకతని పౌరులకి తెలియజేసారు. నాగిరెడ్డిపేట్ గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్యామ్ రీఛార్డసన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతు ప్రతి విద్యార్థి తల్లితండ్రులుకు రహదారి నియమాలు చెప్పి వాటిని ఆచరణలో పెట్టేలా చేయాలి అని ప్రసంగించారు.

# సివిల్ సప్లై మంత్రి ఇలాకాలో అధికారుల నిర్లక్ష్యం

**లక్షల విలువ చేసే గోనె బస్తాలకు చెదలు..**

**సుమారు రెండు వేల బస్తాలను రోడ్డుపై వదిలేసిన డిఆర్డిఎ అధికారులు..**

**పాలకవీడు మండలంలో ఓ డి.ఆర్.డి.ఎ - సి.సి వదిలేసినట్లు ఆరోపణలు..**

**నిర్వాహకుల నిర్లక్ష్యంపై రైతులు మండిపాటు..**



నీలగిరి వార్త పాలకీడు

పాలకీడు మండలంలోని ఐకేపీ కేంద్రం జానపహాడ్ గ్రామం లో అక్టోబర్ నెలలో ప్రారంభమైన సేర్ప్ ఐకెపి కేంద్రానికి తెచ్చిన గోనె సంచులను నిరుపయోగంగా వదిలేశారు. వీటి విలువ సుమారు రెండు లక్షలకు పైగానే ఉంటుందని అంచనా..జాన్ పహాడ్ సెంటర్ ఇన్చార్జి సిసి నిర్లక్ష్యానికి నిదర్శన ప్రభుత్వ సొమ్మును రోడ్డు పక్కన పడేసి సుమారు నాలుగు నెలల నుండి రోడ్డు పక్కన పడి ఉన్న గోనె సంచులు మంచుకి తడుస్తూ ఎండకు ఎండుతూ చెదలు పట్టి ఎలుకలు కొరికి కొత్త గోనె సంచులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చెయ్యడానికి తెచ్చిన గోనె సంచులకు భద్రత కపించకుండా గోనె సంచులలో ఒక్క ధాన్యపు గింజ కూడా కొనుగోలు చేయకుండా లక్షల రూపాయలు విలువ చేసే గోనె బస్తాలను గాలికి వదిలేశారు. రాష్ట్ర సివిల్ సప్లై మంత్రి ఇలా కాలోనే ఇలా నిర్లక్ష్యానికి గోనె సంచులు గురవడంపై స్థానికులు రైతులు మండిపడుతున్నారు. లక్షల విలువైన ప్రభ్యుత్వ పౌర సరఫరాల సొమ్మును రోడ్డు పై పడవేసిన డి.అర్. డి.ఎ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ 31న సూర్యాపేటకు రాక..

**లక్ష డప్పులు వేల గొంతుకల సూర్యాపేటలో జిల్లా సన్నాహక సదస్సును విజయవంతం చేయండి**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఎస్ సి రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరిగే లక్షల డప్పులు వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శన సభను విజయవంతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సన్నాహక సదస్సు ఉద్యమ కార్యాచరణలో భాగంగా జనవరి నెల 31వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రం లోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 12 గంటలకు లక్షల డప్పులు వేల గొంతులు నల్గొండ, సూర్యపేట రెండు జిల్లాల సంయుక్త సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూర్యాపేట చింత వినయ్ బాబు మాదిగ పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని చెప్పారు. కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎంఆర్పిఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల జాతీయ, రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ,మండల నాయకులు తమ జిల్లా నియోజక వర్గ పరిధిలోని ప్రతి మండలము నుండి 50 నుండి 100 మందికి తగ్గకుండా వచ్చే విధంగా వాహనాలు సమకూర్చుకుని బాధ్యతాయుతంగా సూర్యాపేట చేరుకోగలరని తెలిపారు. నాయకుల సొంత గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలించాలని, మీటింగ్ కు వచ్చే ఏ స్థాయి నాయకుడైన మీటింగులో పాల్గొనే ప్రతి ఒక్కరి దగ్గర డప్పు ఉండాలని, ఉద్యమ సూత్రాన్ని ఎవరు ఎట్టి పరిస్థితుల్లో విస్మరించకూడదని తెలిపారు.

# ప్రభుత్వ దేవరకొండ ప్రాంతీయ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్

**వైద్యులు అందుబాటులో ఉండకుంటే చర్యలు**

**ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి**

**అధునాతన సౌకర్యాలతో ప్రభుత్వ ఆసుపత్రులు**

**డాక్టర్ అజయ్ కుమార్ (టీ వి వి పి) కమిషనర్**



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ వ్యాప్తంగా వైద్య ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించడం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ పేదలకు ప్రభుత్వ ఆసుపత్రి పై మరింత నమ్మకం కలిగించే విధంగా డాక్టర్లు పనిచేయాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు.దేవరకొండ ఏరియా ఆసుపత్రిని బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను డి సి హెచ్ ఎస్ మాతృనాయక్ ని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన అన్నారు.అలాగే వైద్యులు సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే పేషెంట్లను చూడాలని తెలిపారు. అనంతరం అన్ని వార్డులను తిరిగి ఆసుపత్రిలో కావలసిన సదుపాయాల గురించి ఆరా తీశారు.

సమాచారము ఇవ్వని సూపరిండెంట్ దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఏ అధికారి జిల్లా కలెక్టర్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ హెల్త్ సెక్రెటరీ గాని, ఎవరు వచ్చినా గాని ఆసుపత్రి సిబ్బంది మీడియాకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు? ఎందుకంటే ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై ఎక్కడ బయట పెడతారన్న భయంతో మీడియాకు సమాచారం ఇవ్వడం లేదు.

బుధవారం వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ వచ్చిన విషయం సూపర్డెంట్ రవి ప్రకాష్ ని చరవాణిలో వివరణ కోరగా మీకు చెప్పాలన్న అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు.ఇప్పటికైనా ఆసుపత్రిలో ఏ సమావేశం జరిగిన మీడియాకు సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వైయస్ కరుణాకర్ కోరారు,కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ మాతృనాయక్, సూపరిండెంట్ డాక్టర్ రవి ప్రకాష్, డాక్టర్ భాను ప్రసాద్, డాక్టర్ మంత్నాయక్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా ఉత్తమ సేవలు

**ఉత్తమ సేవలందించిన బ్యాంక్ మేనేజర్‌కు సన్మానించిన ఎల్ఐసి ఏజెంట్ ఇమ్మడి భద్రయ్య**

**అరుదైన అవార్డును అందుకున్న పున్న సంతోష్ కుమార్**

**కలెక్టర్‌తో ప్రశంసా పత్రం అవార్డు అందుకున్న మేనేజర్**

**శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉపాధ్యక్షులు ఇమ్మడి భద్రయ్య**

**దేవరకొండ గీతా సత్సంగ సమితి అధ్యక్షులు నీలపాండరయ్య**



దేవరకొండ నీలగిరి వార్త

ఉత్తమ సేవలకు గాను అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకోవడం యూనియన్ బ్యాంక్ చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచిపోతుందని దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉపాధ్యక్షులు ఇమ్మడి భద్రయ్య దేవరకొండ పట్టణ గీతా సత్సంగ సమితి అధ్యక్షులు పాండరయ్యలు, అన్నారు. దేవరకొండ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ గా పనిచేస్తూ ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లాలోని 23 బ్యాంకులలో గాను ఉత్తమ జిల్లా బ్యాంక్ మేనేజర్ అవార్డును ప్రశంస పత్రాన్ని అందుకోవడం ఎంతో గర్వకారణమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం బ్యాంకు ను సందర్శించి మేనేజర్ పున్న సంతోష్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజలకు బ్యాంకు సేవలను అందిస్తూ ఖాతాదారుల పట్ల ఆయన చూపించే ప్రేమ అభిమానం వ్యాపార అభివృద్ధిలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు తెలిపారు.

# వెలుగు చూసిన ఆకలాసియా కార్డియా వ్యాధి

**సిరసనగండ్ల గ్రామానికి చెందిన రామ్ రెడ్డికి వైద్యం**

**ప్రస్తుతం నార్మల్‌గా రామిరెడ్డి**

**అరుదైన వ్యాధికి మెరుగైన చికిత్స అందించిన మలక్పేట యశోద ఆసుపత్రి**

**ఆకలాసియా కార్డియా అరుదైన వ్యాధి**

**వ్యాధి వ్యాప్తి చెందితే భయపడాల్సిన అవసరం లేదు**

**డాక్టర్ కిషన్ నుస్నావత్**

**కన్సలెంట్ మెడికల్ గాక్యాస్ట్రో ఎన్టిరాలజిస్ట్**



దేవరకొండ నీలగిరి వార్త

అరుదైన వ్యాధి సోకడంతో వ్యాధి నిర్ధారణ చేసుకోలేక ప్రాణాపాయ స్థితికి చేరుకొని వెయిట్ లాస్ తో రోజురోజుకు ఆహార పదార్థాలు తీసుకోలేనటువంటి పరిస్థితికి వచ్చిన నాగర్ కర్నూలు జిల్లా సిరసనగండ్ల గ్రామానికి చెందిన రామ్ రెడ్డి మలక్పేట యశోద ఆసుపత్రి కి వెళ్ళాడు. వైద్యులు రోగి పరిస్థితిని గుర్తించి ఆకలాసియా కార్డియా అనే వ్యాధిగా గుర్తించారు. 44 సంవత్సరాల వయసు కలిగిన రామ్ రెడ్డిని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కిషన్ నుస్నావత్ సారథ్యంలో 1,30,000తో వైద్యాన్ని అందించి నార్మల్ స్థితికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా దేవరకొండ పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ మాట్లాడుతూ కన్సలెంట్స్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ ఎండోస్కోప్ చికిత్సను ప్రారంభించి వైద్యం కొనసాగించినట్లు తెలిపారు. ఆరు నెలలుగా కేవలం ధర్మపదార్థాలను తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్న ఆసుపత్రికి వచ్చారని తెలిపారు. మలక్పేట అధునాతన సౌకర్యాలు సాంకేతిక విద్యా పరిజ్ఞానం చికిత్స పద్ధతులతో కూడిన గ్యాస్ట్రోఎంటరాలజీ చికిత్స అందుబాటులో ఉందని అత్యంత క్లిష్టతరమైన వ్యాధులకు కూడా యశోద వైద్య బృందం చక్కటి చికిత్స పరిష్కారాలు అందజేస్తుందని యశోద ఆసుపత్రి డైరెక్టర్ గోరు కంటి పవన్, యూనిట్ హెడ్ కే .శ్రీనివాస్ రెడ్డి, శ్రీను శ్రీనివాస్ చిదుర ,లు తెలిపారు. ఈ కార్యక్రమంలో. జిఎం శ్రీనివాస్, వాసు కిరణ్, వినయ్, వెంకటేష్, జితేందర్ ,రాజశేఖర్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాతకు మహా అభిషేకం



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాలను పురస్కరించుకొని 3వరోజు అంగరంగ వైభవంగా దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై శ్రీ వాసవి మాత ఉత్సవ విగ్రహానికి వివిధ రకాల పండ్ల రసాలతో ఘనంగా అభిషేకము నిర్వహించారు. సూర్యాపేట నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అభిషేక కార్యక్రమంలో పాల్గొని భక్తిపారవశంతో కొంతమంది భక్తులు పూనకాలతో ఊగిపోయారు. అంతకుముందు 108 కలశాలతో పంచామృతాలతో పట్టణంలో పెద్ద ఎత్తున మహిళలు వాసవి మాత మాల ధారణ స్వాములు కోలాటాలతో ఊరేగింపుగా శోభయాత్ర నిర్వహించి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో వాసవి దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, వాసవి మాలాధారణ నిర్వాహకులు పబ్బతి వేణుమాధవ్, కల కోట లక్ష్మయ్య మాట్లాడుతూ గురువారం సాయంత్రం మూడు గంటలకు వాసవి దేవాలయం నుండి నాసిక్ కు చెందిన రాండోల్ బృందం తో పాటు , కోలాటాలతో పెద్ద ఎత్తున సూర్యాపేటలో మొట్టమొదటిసారిగా కనీ విని ఎరుగని రీతిలో శోభయాత్ర నిర్వహిస్తున్నట్లు భక్తులు పెద్ద ఎత్తున శోభయాత్రలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలన్నారు. ఈనెల 31న వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకం తో పాటు హెూమం, ఒడిబియ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, దేవాలయ కమిటీ సభ్యులు, సింగిరి కొండ రవీందర్ ,తోట శ్యాంప్రసాద్, పోలా రాధాకృష్ణ, వెంపటి శబరినాథ్,ఈగ దయాకర్, బిక్కుమల్ల కృష్ణ, నూక రవిశంకర్, మంచాల శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, గుండా శ్రీధర్, రాచర్ల కమలాకర్, తోట రమేష్, మీలా వంశీ, బజ్జూర్ శ్రీనివాస్, గుమ్మడవెల్లి శ్యామ్, యామ సంతోష్, వంగవీటి రమేష్, సింగిరికొండ ప్రదీప్ కుమార్ , మనసాని రామమూర్తి, చిలుకల స్వాతి శ్రీనివాస్, మనసాని నాగేశ్వరరావు, సింగిరికొండ కరుణ, పబ్బతి వసంత, కలకోట అనిత, గుండా శ్రీదేవి, దేవరశెట్టి ఉమారాణి, తెడ్లపల్లవి, పోలా సుధామని, గుండా సుధా మాధురి, వంగవీటి సుజాత, పైడిమర్రి కేశవులు,ఈగ.విజయ లక్ష్మి,బిక్కు మల్ల ఉదయశ్రీ, మిట్టపల్లి శ్రీదేవి, సుజాత, లక్ష్మి,జ్యోతి, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రోజువారి మందులతో క్షయ నివారణ మరింత సులభం

**డిప్యూటీ .డిఎం .అండ్ హెచ్ ఓ . జయ మనోరి**



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

రోజువారి మందులతో క్షయ వ్యాధిని మరింత సులభంగా తగ్గించవచ్చని %ణఎ ణఎడఎశీ% జయ మనోరీ అన్నారు. ఈరోజు హుజూర్నగర్ గోవిందాపురం లో నిర్వహించిన నీక్షయ్ శివర్ కార్యక్రమంలో భాగంగా క్షయ నిర్ధారణ పరీక్షల శిబిరంలో మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉన్న రాత్రివేళలో జ్వరం, బరువు తగ్గటం, కల్లెలో రక్త జీరలు కనపడినట్లయితే క్షయ వ్యాధిగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాలని, క్షయ వ్యాధి నిర్ధారణ అయినట్టయితే రోగికి ఉచితంగా మందులు అందించడంజరుగుతుందన్నారు. చికిత్స కాలంలో రోగి పోషకాహార నిమిత్తం సొంత ఖర్చులతో నిక్షయ్ మిత్ర స్థానిక హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ 800 రూపాయల విలువ గల కీట్ ను చికిత్స పూర్తయ్యే వరకు అందించనునట్లు తెలియజేశారు. ఒక క్షయ రోగి నిర్లక్ష్యంగా వ్యవహరించి నట్లయితే సంవత్సరానికి ఆ ప్రాంతంలో 12 నుంచి 15 మందికి వ్యాధిని వ్యాప్తి చేసే అవకాశం ఉన్నందున ప్రజలు సమీప ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యన్ హెచ్ యం ప్రోగ్రాం అధికారి ఉమా, మెడికల్ ఆఫీసర్ వేణుగోపాల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పద్మ, సుమిత్ర, కౌన్సిలర్ సౌజన్య, .నూర్జహాన్, సూపర్ వైజర్ పద్మ, రమేష్,హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, శ్రీనివాస్, లక్ష్మి ,వరలక్ష్మి, వెంకన్న మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆర్టిసి బస్ ఢీకొని వ్యక్తికి గాయాలు



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో బుధవారం ప్రైవేట్ ఆర్టీసీ బస్సు మోటార్ సైకిల్ వెనుక నుండి ఢీకొని గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. హుజూర్ నగర్ ఎస్సై జి ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కోనాయిగూడెం గ్రామానికి చెందిన సారెడ్డి వెంకట్ రెడ్డి సొంత పని నిమిత్తం మోటార్ సైకిల్ పై హుజూర్ నగర్ కు వచ్చి తిరిగి తన గ్రామానికి వెళ్లుచుండగా మార్గమధ్యలో మణుగూరు డిపోకు చెందిన టీ యస్ 28.టి.బి 3324 నెంబర్ గల బస్ డ్రైవర్ గోపాలపురం గ్రామశివారోలో వెనుక నుండి డీకొట్టగా తలకు, కాళ్ళ కు,చేతులకు గాయాలు తగిలాయని వెంకట్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాం అన్నారు.

# కుమార్తె పుట్టినరోజు సందర్భంగా ఆర్థిక సహాయం

**"బిసిసంఘంమండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు"**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 29

మునగాల మండల కేంద్రానికి చెందిన బీసీ సంఘం మండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు కుమార్తె శ్రావ్య పుట్టినరోజు సందర్భంగా మునగాలలోని నిరుపేద కుటుంబానికి చెందిన వెంగళం రాంబాయమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలియడంతో ఆమెకు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాటికొండ సురేష్ ,కాలేశ్వరరావు పాల్గొన్నారు.

# ఇందిరా అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 29

మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో గల ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో దేవరశెట్టి లింగయ్య జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని జగదాంబ కుమారులు దేవరశెట్టి శంకర్రావు దేవరశెట్టి నాగేశ్వరరావు సహకారంతో వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో అన్నదానం, స్వీట్లు పండ్లు పంపిణీ చేసి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తి నరేందర్ (సెక్రటరీ),వెంపటి ప్రసాద్ (కోశాధికారి),పంబ గీతా దేవి, బెలితే భరత్, బోనాల సైదారావు , కొండూరి మాధవి ,వంగవీటి నాగరాజు ,వాసవి క్లబ్ గౌరవ సలహాదారులు దేవరశెట్టి శంకర్రావు, చండూరి నాగమహేశ్వరరావు, గుడుగుంట్ల సాయి మరియు ఆశ్రమ నిర్వాహకులు పాల్గొనడం జరిగింది.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీఎస్పీ పార్టీ నాయకులు



నాంపల్లి నీలగిరి వార్త జనవరి 29:

మండల కేంద్రంలోని బీఎస్పీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్సై తాసిల్దార్‌ను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగాసన్మానించారు పలు అంశాలపై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలోఆ పార్టీ మండల అధ్యక్షులు పూదరి ధనుంజన్ మండల కోశాధికారి పొంగువల లింగస్వామి జిల్లా నాయకులు సామ్రాట్ కిరణ్ జిల్లా నాయకులు శోభన్ మండల నాయకులు దుబ్బ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవస్థానాన్ని బుధవారం వికాస్ రాజ్, ఐ ఏ ఎస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఆర్ అండ్ బి సందర్శించారు. ఆయన వెంట వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, ఆర్ అండ్ బి సి ఈ ఎస్ ఈ తదితరులున్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ ఈవో శేషు భారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజ అనంతరం ప్రముఖులకు అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి వల్లినాయగం , అసిస్టెంట్ స్థపతి గణేష్ దేవస్థానమునకు విచ్చేసి దేవస్థానము నాలుగు వైపులా నిర్మించనున్న రాజగోపురాల ప్లాన్లు ఎస్టిమేట్లు పరిశీలించి కొలతలు తీసుకోవడం జరిగింది.

# దొంగిలించిన బండిని పట్టుకొని బండి ఓనర్‌కు అప్పగించిన ట్రాఫిక్ పోలీసులు




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పి. రమేష్ %ూజ% 3853 విధుల్లో భాగంగా వరంగల్ హనుమాన్ జంక్షన్ నందు విధులు నిర్వహిస్తుండగా ఒక బండి ఈ రోజున 12.00 గంటలకు %ూ03జుణ%4124 గ్లామర్ బండి అనుమానస్పదంగా కనిపించడంతో అడ్రస్ తెలుసుకొని ఫోన్ చేయగా, తాను బిళ్ళ అనిల్ అని తెలుపగా మండలం లో ముచ్చర్ల గ్రామంలో తన ఇంటి ముందు వెహికల్ పెట్టుకోగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తన బైక్ దొంగిలించడని తెలియజెశారు. ఆవ్యక్తికి పోలీసులు మాకు బండి దొరికిందనీ తెలపడంతో వరంగల్ ట్రాఫిక్ పిఎస్ లో బండి ఉంది అని కానిస్టేబుల్ రమేష్ వారికి తెలియజేశారు. వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ సదరు బండి ఓనర్ కు బండి అప్పగించారు. బండి దొరకడంలో చురుకైన పాత్ర వహించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ రమేష్ ని ట్రాఫిక్ సిఐ రామకృష్ణ అభినందించారు.

# విద్యార్థులతో ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమం

వరంగల్ బ్యూరో నీరగిరి వార్త.



బుధవారం నెహ్రూ యువజన కేంద్రం వరంగల్ తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాల విద్యార్థులు జి డబ్ల్యు ఎం సి ఆఫీస్ నుండి ర్యాలీగా వెళ్లి ఎంజీఎం సెంటర్ మీదుగా గోపాల స్వామి టెంపుల్ వరకు వెళ్లి మరల ఎంజీఎం సెంటర్ కు వచ్చి ఎంజీఎం సెంటర్ లో మానవహారం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ విచ్చేసి ర్యాలీలో పాల్గొన్నారు . వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ ట్రాఫిక్ అవేర్నెస్ గురించి 250 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. దానిలో భాగంగా అందరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని, వెహికల్ డాక్యుమెంట్స్ అన్ని కలిగి ఉండాలని, రాంగ్ రూట్లో వెళ్లొద్దని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయొద్దని, త్రిబుల్ రైడింగ్ వెళ్లొద్దని, మైనర్ కు బండి ఇవ్వద్దని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల పద్మావతి ఫార్మసీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ,నెహ్రూ యువజన కేంద్రం వరంగల్ జూనియర్ అసిస్టెంట్ దేవిలాల్ వరంగల్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అజం జాహి కార్మిక భవన స్థలాన్ని ఆక్రమించిన సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అజంజాహి కార్మికుల భవన స్థలాన్ని కాపాడాలని,కబ్జాకోరులకు సహకరించిన మునిసిపల్ అధికారులపై చర్యలు తీసుకువాలని బుధవారం జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ శ్రీ బస్వరాజు సారయ్య డిమాండ్ చేసారు.అజంజాహి మిల్ కార్మికుల స్థలం ముమ్మాటికీ కార్మికులదే అని, జిల్లాలో ప్రతి ఒక్కరికి ఈ విషయం తెలుసని,కానీ తప్పుడు పత్రాలు సృష్టించి వాటి ద్వారా మునిసిపల్ అనుమతి పోంది కార్మికుల భవనాన్ని నేలమట్టం చేయడం దారుణమని పేర్కొన్నారు. తప్పుడుదారిలో అనుమతినిచ్చిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని, కార్మికుల స్థలాన్ని పరిరక్షంచాలని డిమాండ్ చేసారు.

# చార్టెడ్ అకౌంట్స్ ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్ వ్యాపార వర్గాలతో అవగాహన సదస్సు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం రోజున ఉదయం గం 11:30 లకు డైరెక్టరేట్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ (ఇంటలిజెన్స్ అండ్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్) - 2, హైదరాబాద్ వారిచే "ఈహో హో- వెరిఫికేషన్ స్కీం- 2021" అనే అంశంపై చార్టర్డ్ అకౌంటెంట్స్ ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్స్ ఛాంబర్ వివిధ వ్యాపార వర్గాల ప్రతినిధులతో అవగాహన సదస్సు , రత్న హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించబడినది. ఈ అవగాహన సదస్సులో ఆదాయపు పన్ను అధికారి కె.పి.సి శేఖర్ మాట్లాడుతూ ఆదాయపు పన్ను రిటర్న్స్ సమర్పించిన తర్వాత వాటిని పరిశీలించి అధికారులు కొన్ని అంశాలపై వివరణలు కోరుతారని, అట్టి నోటీసులకు తక్షణమే స్పందించి కోరిన వివరాలు సమర్పించాలని, అలా వివరాలు సమర్పించకుండా తప్పుడు సమాచారంతో ఆలస్యం చేసినట్లు అయితే తగిన చర్యలు తీసుకుంటామని తెలుపుతూ ఆదాయపు పన్ను చట్టాలపై అవగాహన కల్పించినారు.



ఈ సదస్సునకు హాజరైన వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు వ్యాపారులకు ఎంతో ఉపయోగపడతాయని అభినందిస్తూ, ఇలాంటి సదస్సులు వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఛాంబర్ కార్యాలయంలో నిర్వహించినట్లయితే ఎక్కువమంది వ్యాపారులకు ప్రయోజనకరంగాఉంటుందని, వివిధ రంగాల వ్యాపారులు పాల్గొని తమ తమ సందేహాలను నివృత్తి చేసుకొని చట్టాలపై అవగాహన పెంపొందించుకోగలరని మరియు ఇలాంటి సదస్సులు నిర్వహించడానికి ఛాంబర్ తమ వంతు తోడ్పాటు అందిస్తామని తెలియజేసినారు.ఈ కార్యక్రమమునకు ఇన్కమ్ టాక్స్ అధికారులు టాక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు త్రిపురనేని గోపీచంద్ ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్స్ వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తోట సంపత్ కుమార్ చాంబర్ ఉపాధ్యక్షులు మొగిలి చంద్రమౌళి , కోశాధికారి అల్లే సంపత్ , కార్యవర్గ సభ్యులు కైలాస హరినాథ్ , గౌరీశెట్టి శ్రీనివాస్ , కాటన్ సెక్షన్ అధ్యక్షులు చింతలపల్లి వీరా రావు , చిల్లీస్ సెక్షన్ అధ్యక్షులు శ్రీ రాజేష్ డి. కరాని కోల్డ్ స్టోరేజ్ సెక్షన్ ప్రతినిధి పూనాటి హరి బాబు సంబంధిత సభ్యులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పై చర్య తీసుకోవాలి

**ఏ ఐ ఎస్ ఎఫ్, యూత్ కాంగ్రెస్.**

స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్నారని పాఠశాల యాజమాన్యం పై చర్య తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ మరియు ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యా అధికారిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ జానీ ఎండీ యునస్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం పాఠశాల కనీస వసతులు లేకుండా నిర్వహిస్తున్నారని కబోర్డు లతో నిర్మించిన క్లాస్ రూమ్ లు కనీస విద్యార్హతలు లేని వారిని ఉపాధ్యాయులుగా నియమించి పాఠాలు బోధిస్తున్నారని పాఠశాలలో ఫైర్ సేఫ్టీ కూడా లేదని వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు కనీస వసతులు



కల్పించడం లేదని ఆరోపించారు. ఇదేంటని ప్రశ్నిస్తే సదరు తల్లిదండ్రులను దబాయిస్తున్నారని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తే పోలీస్ కెసులు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ యూ ఐ మండల నాయకులు నీల మహేష్, సృజన్, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనుల బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ లో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అటవీ, దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.తొలుత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాపం తెలిపారుఅనంతరం సర్వసభ సమావేశంలో మేయర్ ప్రవేశపెట్టిన పలు బిల్లులకు ఆమోదం తెలిపారు.తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 13 డివిజన్ల పరిధిలో లోని విలీన గ్రామాలలో సీసీ రోడ్లు %డ% డ్రైనేజీల కోసం నిధులు కేటాయించి సమస్యలు పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ బండి గుండు సంజయ్.అమిత్ షా చెప్పులు మోసుకో ..

**గద్దర్ కాలి చెప్పు కూడా నిన్ను అసహ్యించుకుంటుంది,**

**అమరవీరుల స్తూపం వద్ద క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలి**

**తెలంగాణ జన సమితి పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్**

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



ప్రజా కవులపై, కళాకారులపై, తెలంగాణ ప్రజలపై మరోసారి బిజెపి కపట ప్రేమ బయటపడిందని, గద్దర్ కు పద్మశ్రీ అవార్డు రాకపోవడం బిజెపి వైఖరికి నిదర్శనమని తెలంగాణ జన సమితి పార్టీ భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ పూనెం ప్రదీప్ కుమార్ అన్నారు. ప్రజా సమస్యలే ఏజెండాగా అడవి బాట పట్టిన గద్దరన్న తుపాకీ కంటే భారత రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం దిశగా మాత్రమే సమస్యలు తీరుతాయనే దృఢ సంకల్పంతో జన జీవన స్రవంతిలో కలిసి, ప్రజలను చైతన్యం చేయడం ద్వారా ప్రజా యుద్ధనౌకగా పేరుగాంచిన వ్యక్తి గద్దర్ అని ఆయన కొనియాడారు. అమిత్ షా కాలు చెప్పులు మోసుకుంటూ బిజెపి పార్టీ పడవేసే పదవులను అడ్డం పెట్టుకొని బతుకుతున్న నువ్వు గద్దర్ ను విమర్శించే స్థాయి కాదని గుర్తు చేసుకోవాలన్నారు. పొడుస్తున్న పొద్దు అనే పాట లేకుంటే తెలంగాణ ఎప్పటికీ వచ్చే అవకాశం ఉండేది కాదనే విషయం గుర్తెరగాలని, ఆరోజు కాలుకు గజ్జ కట్టి వాడవాడలో తిరిగి తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను, చైతన్యాన్ని రగిలించి తెలంగాణ సాధనలో భాగస్వామైన గద్దర్ ను విమర్శించడం సూర్యుని మీద ఉమ్మి వేయడం లాంటిదేనని ఆయన మండిపడ్డారు. అనేకమంది వీరుల త్యాగ పోరాటం ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు నీకు పదవి వచ్చిందంటే అది ఆ వీరుల త్యాగఫలమైన అని గుర్తు పెట్టుకోవాలన్నారు. అసలు తెలంగాణ ఉద్యమ సమయంలో ఎక్కడ దాక్కున్నావని, తంబాకు తింటూ తడిగుడ్డ వేసి పడుకున్న నువ్వు, ఉద్యమ సమయంలో లేని నీకు తెలంగాణలో పదవి ఇవ్వడం బిజెపి పార్టీకే సిగ్గుచేటని ఆయన అన్నారు. అమరవీరులపై అవాకులు చవాకులు పేలితే తెలంగాణ సమాజం నిన్ను విడిచిపెట్టదని, యావత్ తెలంగాణ సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పి అమరవీరుల స్తూపం దగ్గర ముక్కు నేలకు రాసి కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మేయర్ అధ్యక్షతన బల్దియా సర్వసభ్య సమావేశం

**బల్దియా పరిధిలోని పేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా అమలుకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో బుధవారం నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది.ఇటీవల మరణించిన మాజీ ప్రధాని స్వర్గీయ డా. మన్మోహన్ సింగ్ కు కౌన్సిల్ సంతాపం తెలిపి 2 నిం.లు మౌనం పాటించింది.నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశం 23 ఎజెండా అంశాలు రూ. 65.8 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది.అనంతరం వరంగల్ లోక్ సభ సభ్యురాలు డా.కడియం కావ్య బల్దియా ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా కమిషనర్ ప్రమాణ స్వీకారం చేయించారు.బల్దియా పరిధి లోని పేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా అమలుకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది.ఈ సందర్భం గా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ మాట్లాడుతూ వరంగల్ మహా నగర సమగ్రాభివృద్దే ధ్యేయం గా రాష్ట్ర ముఖ్యమంత్రి నిధుల వరాల జల్లు కురిపించారని అన్నారు.నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంతో సమానంగా వరంగల్ మహా నగర సమగ్రాభివృద్ధి కోసం గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం, ఏ మంత్రి చేయని విధంగా కనివిని ఎరుగని రీతిలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నవంబర్ 19 న వరంగల్ మహానగరం



పై నిధుల వరద పారించారని వరంగల్ నగరాభివృద్ధికి సుమారు రూ .6100 కోట్లు మంజూరు చేయడం వరంగల్ నగర వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో తన నియోజకవర్గానికి సంబంధించిన 31 గ్రామాలు విలీన మైనందున ఆయా గ్రామాల నిరుపేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించుటకు గాను కౌన్సిల్ ద్వారా ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని కోరారు.పలువురు కార్పొరేటర్లు ఆయా డివిజన్లకు సంబంధించిన అనధికారిక నిర్మాణాలు, దోమల నివారణ వీధి దీపాలు సరిగా వెలగక పోవడం కుక్కల బెడద తదితర సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా సంబంధిత విభాగాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మేయర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పోచం పెల్లి శ్రీనివాస్ రెడ్డి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే డిప్యూటీ మేయర్ రిజ్వాన మసూద్ షమీం కార్పొరేట్లతో పాటు బల్దియా కు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ బొల్లి గొడ్డు సారయ్య కుటుంబాన్ని పరామర్శ

**వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం రంగశాయిపేట చెందిన మాజీ కౌన్సిలర్ బొల్లి గొడ్డు సారయ్య సతీమణి విమల దేవి మరణ వార్త తెలుసుకొని వారి గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

# అన్నవితరణ కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ సిఐ రామకృష్ణ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మౌని అమావాస్య సందర్భంగా బుధవారం మధ్యాహ్నం గోపాలస్వామి గుడి ప్రాంగణంలో మూకాంబిక సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ ప్రారంభిస్తున్న వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ.

# లక్షల డప్పులు, వేల గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**,ప్రచార నిమిత్తం ఇంటింటికి వెళ్లిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు.**

**భద్రాచలం మండల అధ్యక్షురాలు బొక్కా వినేష్ మాదిగ.**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఫిబ్రవరి 7 తారీఖున జరిగేటటువంటి లక్షల డప్పులు వేల గొంతుల జయప్రదం చేయాలని ప్రచార నిమిత్తం ఈరోజు భద్రాచలంలోని స్థానిక భూపతిరావు కాలనీ మరియు ఏ ఎస్ ఆర్ కాలనీ లో వర్గీకరణ సాధించడానికి మనిషికి ఒక డప్పుతో హైదరాబాదుకు రావాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సూర్య వాణి మాదిగ పాల్గొన్నారు.మరియు ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల అధ్యక్షురలు గుండే సుహాసిని మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు కారుమంచి సతీష్ మాదిగ, ఎమ్మా ర్పీఎస్ మహిళా మండల్ అధ్యక్షురాలు తిప్పనపల్లి సమ్మత మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, సీనియర్ నాయకులు బొక్క రాంబాబు మాదిగ, మిరియాల రమాదేవి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా కేడల జనార్ధన్ పటేల్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ లో రంగసాయిపేట వాస్తవ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కిలా వరంగల్ పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్ ను వ్యవసాయ మార్కెట్ పాలక వర్గంలో డైరెక్టర్‌గా నియమి తులయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేడల జనార్ధన్ మాట్లాడుతూ తనమీద నమ్మకం ఉంచి నాకు బాధ్యతను అప్పగించిన మంత్రి కొండా మురళీధర్ రావు దంపతులకు కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళలకు రాజకీయాధికారాన్ని కల్పించాలి

**మహిళా సాధికారితపై ఉద్యమించండి : బాగం హేమంతరావు**




ఖమ్మం నీలగిరి వార్త బ్యూ రో 29 జనవరి :
దేశజనాభాలో సగం భాగం ఉన్న మహిళలకు రాజకీయ అధికారం లేకుండా మహిళల సమస్యలు పరిష్కారం కావని, స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినా రాజకీయ అధికారం అడుకోవడం సిగ్గుచేటని బాగం హేమంతరావు అన్నారు. మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్. ఐ. డబ్ల్యు) ఖమ్మం జిల్లా జనరల్బాడీ సమావేశం బుధవారం పోటు కళావతి అధ్యక్షతన ఖమ్మం గిరిప్రసాద్భవన్లో జరిగింది. ఈ సమావేశం ముఖ్యఅతిథిగా పాల్గొన్న సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ రాజకీయపార్టీలకు ఎన్నికల సమయంలో ఓట్లకోసం మహిళలు గుర్తుకొస్తారుకాని అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలను విస్మరిస్తున్నారన్నారు. మహిళా సాధికారితపై మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. టీవీసీరియల్లలో మహిళలను విలన్గా చిత్రీకరించడం వలన ప్రజలలో చులకన భావన ఏర్పడుతుందని దీనిని అదుపు చేయాలని హేమంతరావు కోరారు. జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి ఏపూరి లతాదేవి మాట్లాడుతూ దేశంలో పబ్లు, బహిరంగంగా డ్రగ్స్, గంజాయి విచ్చలవిడిగా లభ్యమవడంతో వాటికి బానిసలైన యువత మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారని నిత్యం ఏదో ఒక చోట అగత్యాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ జనరల్బాడీ సమావేశంలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, మహిళ సమాఖ్య నిర్మాణ ఉ వసంఘం బాధ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి నిర్మల, నాయకులు మందడపు రాణి, కన్నెబోయిన విజయమ్మ, కర్నాటి నళినీ, సోమొజుల సరోజనమ్మ, ఎస్.కె. రంజాబీ, మహ్మద్ జాస్మిన్, మేళ్ళచెరువు లలితా, దండి రాజేశ్వరీ, కళావతి, రాంబాయమ్మ, బందారు కుమారి, ఈశ్వరమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జి ఎం పి ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



ఖమ్మం నీల గిరి వార్తా బ్యూరో జనవరి 29
జి ఎం పి ఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ పశువర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ కె. వెంకట నారాయణ, డిసిసిబి మాజీ జిల్లా అధ్యక్షులు కూరాకుల నాగభూషణం, జిఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు చింతలచెరువు కోటేశ్వరావు గార్లు ఆవిష్కరించారు. స్థానిక వెటర్నరీ జెడి కార్యాలయంలో జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య అధ్యక్షతన జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జెడి వెంకటనారాయణ, కూరాకుల నాగభూషణం, చింతలచెర్వు కోటేశ్వరరావు గార్లు మాట్లాడుతూ జిఎంపిఎస్ ప్రతి సంవత్సరం నూతన సంవత్సరం క్యాలెండర్ ను విలువైన సమాచారంతో తీసుకురావడాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. గత 26 సంవత్సరాలకు పైగా గొర్ల, కాపరుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర జిఎంపిఎస్ ది అన్నారు. గొర్ల కాపరుల సంక్షేమం కోసం అనేక జీవోలు సాధించడంలో కీలకమైన కృషి జిఎం పి ఎస్ చేసిందన్నారు. ఈ సంఘం ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణ రాష్ట్రంలోనూ బలోపేతం కావడంలో కాసాని ఐలయ్య గారు కృషి మరువలేనిదని గుర్తు చేశారు. వారి ఆశయ సాధన కోసం భవిష్యత్తులో జిఎంపిఎస్ పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ కార్యక్రమాలు గొర్ల కాపరులకు అందేలా చేస్తూనే, రావాల్సిన వాటికోసం, ప్రభుత్వ వాగ్దానాలు అమలు చేయడం కోసం ఐక్యంగా అందర్నీ కలుపుకొని జిఎంపిఎస్ పోరాటాలు నిర్వహించడంలో ముందు పీఠిన ఉందని వక్తలు పేర్కొన్నారు. క్యాలెండర్ తీసుకురావడంలో సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తు జియంపియస్ తీసుకోబోయే కార్యకలాపాలు విజయవంతం కావాలని కోరారు.
ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఏడి శ్రీ రమణ గారు, డాక్టర్ రాజు, జిఎంపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మామిళ్ల వెంకటేశ్వర్లు, ఎర్రబోయిన గోవిందు, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా నరసింహారావు, సహాయ కార్యదర్శి భట్టు నరసింహారావు, నాయకులు గాయం తిరుపతిరావు, ధనియాకుల రామయ్య, చింతల రమేష్, శిరీష, తిరుపతిరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మార్గ సూచికలు , స్పీడు బేకర్లు , సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ కు వినతిపత్రం



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో జనవరి 29:
స్థానిక 1వ పట్టణం 23 %&% 24 వ డివిజన్ ముస్తాఫా నగర్ నందు రోడ్డు మార్గ సూచికలు , ప్రధాన కూడలి యందు సెంట్రల్ లైటింగ్ , ప్రభుత్వ పాఠశాల , కళాశాలల ముందు స్కూల్ జోన్ బోర్డ్ , స్పీడు బేకర్లు ఏర్పాటు చేయాలని నగర పాలక సంస్థ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లా కు భారతీయ జనతా పార్టీ 1వ పట్టణ కమిటీ మరియు అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన వినతి పత్రాన్ని అందించారు . అలాగే ఆహార భద్రద కార్డు , ఇందిరమ్మ ఇండ ఎంపికయందు ఆర్హులైన ప్రతి పేద వారికి రాజకీయలకు అతీతముగా పారదర్శకంగా ఏపింక చేయాలని కోరారు . ముస్తాఫా నగర్ ఏరియ గుర్రాల బొమ్మ సర్కిల్ నందు రోడ్డు మార్గ సూచికలు లేనందున భారీ వాహనములు తిరుగుటకు ఇబ్బంది కరముగా ఉన్నదని అట్టి మూడు రహదారుల వద్ద ట్రాపిక్ సమస్యలు నిరంతరము ప్రమాదాలు జరుగుచున్నవి అని రాత్రి సమయం నందు సరైన లైటింగ్ లేకపోవుట దీనికి ప్రధాన కారణం అన్నారు . అలాగే అక్కడ సి.సి కెమారాలు ఏర్పాటు చేయాలని కోరారు . అలాగే శాంతి నగర్ కళాశాల వద్ద విద్యార్థులు నిరంతరము వాహనదారుల చేత ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. కనీసం బోర్డ్ సూచికలు , స్పీడ్ బ్రేకర్లు లేకపోవటం వలనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు . ఒకసారి పర్యవేక్షించగలరు అని కోరారు . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ , జిల్లా నాయకులు మంద సరస్వతి , బోయినపల్లి శేఖర్ , వేల్పుల సుధాకర్ , వీరవల్లి రాజేష్ , మార్తి ప్రసాద్ , వీరాస్వామి , బండ్ల రిగాన్ , రవి రాథోడ్ , రుద్రగాని మాధవ్ , టౌన్ నాయకులు పాలేపు రాము , జగదీష్ , ఫణికుమారి , జనార్దన్ , యుగంధర్ నాగేందర్ , శ్రీకాంత్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# పులిగుండల ప్రాజెక్టుకు సందర్శకులు పెంచేలా చర్యలు: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**అడవి మార్గంలో కాలినడకన పులిగుండల ప్రాజెక్టు ను సందర్శించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోజనవరి -29
పచ్చని అడవి, ఆహ్లాదకరమైన వాతావరణంలో కనువిందు చేస్తున్న పులిగుండాల ప్రాజెక్టు ను ఎకో టూరిజం ప్రాంతంగా ఫిబ్రవరి నుండి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, సత్తుపల్లి డివిజన్ తల్లాడ పరిధిలోని కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ పులిగుండల ప్రాజెక్ట్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పరిశీలించారు. సుమారు 5 కిలోమీటర్లు అడవిమార్గం గుండా కాలినడకన గుట్ట పైకి ఎక్కి పులిగుండాలను కలెక్టర్ సందర్శించారు. ఎకో టూరిజం ప్రణాళికలో భాగంగా కలెక్టర్ కమాండర్ జీపులో ప్రయాణించి పచ్చని సోయగంతో ఉన్న అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ కోసం మొత్తం ఏరియాని పరిశీలించారు. పాలపిట్ట ఓరియల్ టవర్ ఎక్కి బైనాక్యులర్ ద్వారా చుట్టుపక్కల ఏరియల్ వ్యూ కలెక్టర్ చూశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎక్కువగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు, చెరువు, గుట్టల నుండి జాలువారే నీళ్ల తో అడవిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఆర్యోగమనే సంపద వస్తుందని అన్నారు. రానున్న తరాలకు పర్యాటక ప్రాంతంగా తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి చేస్తామని తెలిపారు.
ప్రకృతిని కాపాడుకోలేక మనకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు అభివృద్ధి చేపట్టామన్నారు. పులిగుండల ప్రాజెక్టు లో ఆహ్లాదం పంచే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. పర్యాటకుల కోసం చెరువులో బోటింగ్, వసతి కాటెజ్ లు, భోజనం, త్రాగునీరు వసతులను కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబం, పిల్లలతో సందర్శించి ఆనందంగా గడిపేలా కార్యక్రమం తయారు చేస్తామని అన్నారు. చెరువులో సంచరించే పక్షులు, పులిగుండల చరిత్ర చెప్పే విధంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు గైడ్ లు కూడా అందుబాటులో ఉంటారని అన్నారు. పిల్లలకు సైక్లింగ్, ఓపెన్ జిమ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, అటవీ రేంజ్ అధికారి జి. నాగేశ్వరరావు, అటవీశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టి పి టి ఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి పన్నాల గోపాల్ రెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించండి




ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 29
నాణ్యమైన ఉచిత విద్య అందించుటకు ప్రభుత్వ పాఠశాలల ను దశలవారీగా సెమి రెసిడెన్షియల్ స్కూల్ గా మార్చి, ప్రైవేటు పాఠశాలలను నిషేధించాలని ప్రధాన ఉద్దేశంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో పాల్గొంటున్నాం. 2014లో స్పెషల్ టీచర్ల వివరాలను సేకరించిన ప్రభుత్వం 10 సంవత్సరాలు అయినప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2019 నుండి స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చి పెన్షన్ బెనిఫిట్ కు వర్తింప చేసినది, కానీ మన రాష్ట్రములో ఉన్న ఉపాధ్యాయ సంఘాలు కానీ, ఎమ్మెల్సీలు గాని పట్టించుకున్న దాఖలాలు లేవు. స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసి పెన్షన్ కు బెనిఫిట్ కల్పించాలని ,317 జీవో వలన ఉపాధ్యాయ, ఉద్యోగులను స్థానిక జిల్లాల నుండి స్థానికేతర ప్రాంతాలకు బదిలీ చేసినప్పటికీ ఎవరు పట్టించుకోలేదు దీని మూలంగా దాదాపు 20 మంది ఉపాధ్యాయులు హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోయిన విషయం తెలిసినదే, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు గానీ, ఉపాధ్యాయ సంఘాలు గాని ఉపాధ్యాయ విద్యా సంక్షేమానికి పాటు పడక పోవడం మూలంగా విద్యార్థి దశ నుండి ఉద్యమాలలో పాల్గొన్నాను ఉపాధ్యాయుడిగా ఏపీటీఎఫ్, టి పి టి ఎఫ్ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర కార్యదర్శిగా కూడా పని చేసి నాను పదవి విరమణ పొందినప్పటికీ ఉపాధ్యాయ ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటున్నాను అందుకే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేయాలని అధ్యాపక, ఉపాధ్యాయ, తెలంగాణ ఉద్యమకారుల మద్దతో పోటీ చేస్తున్నాను . ఐదు సంవత్సరాలు పనిచేసిన ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే, ఎంపీలకు పెన్షన్ మంజూరు చేస్తున్నప్పటికీ 30 సంవత్సరాలకు పైగా ప్రజలకు సేవ చేస్తున్న ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వకపోవడం చాలా విచారకరం సి పి ఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ కొనసాగించాలి. మధ్యాహ్న భోజనం వలన ప్రధానోపాధ్యాయులు బోధనకు దూరమవుతున్నారు వారికి అకాడమిక్ పని మాత్రమే ఉండాలి, మధ్యాహ్నం భోజనానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వేతనాలు ఒకటో తేదీ కాకుండా 17 – 20 తేదీలలో వేతనాలు చెల్లిస్తున్నారు . జీరో వన్ జీరో పద్దు పై మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని , ఎయిడెడ్, గురుకుల, కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయు లందరికీ జీరో వన్ జీరో పద్దు ద్వారా వేతనాలు చెల్లింపు జరగాలి సమగ్ర శిక్ష ఉద్యోగు లందరినీ రెగ్యులర్ చేయాలి ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలి. విద్యావ్యవస్థను పూర్తిగా ఒకే బోర్డు క్రిందికి తీసుకురావాలి. గత సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను క్లియర్ చేయాలని , ఈ – కుబేర్ వ్యవస్థను రద్దు చేస్తూ ట్రెజరీ డిపార్ట్మెంట్ ద్వారా బిల్లులను క్లియర్ చేసే పాత విధానాన్ని పునరుద్ధరించి, ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ల సాధనకు అన్ని సంఘాలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కారము నకు కృషి చేస్తాము అని అన్నారు . ఈ కార్యక్రమంలో పన్నాల గోపాల్ రెడ్డి , గుండెబోయిన నాగేశ్వరరావు , కాట్ల జగన్నాథం , సుభాని షేక్ తదితరులు పాల్గొన్నారు .

# 60 వసంతాల ఉత్సవాలను ఆనంద ఉత్సాహ పూరిత కోలాహలంగా జరుపుకుందాం

**పూర్వ విద్యార్థులు రండి రారండి 31వ తేదీ జనవరి 20 25 ఉదయం 9 గంటలకు మన స్కూలుకు రావలసిందిగా పూర్వ విద్యార్థుల సంఘం పిలుపు**



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో జనవరి 29 2025:
ఖమ్మం నగరం మాంట్ ఫోర్ట్ హై స్కూల్ లో జరుగు 60 వసంతాల ఉత్సవాలను ఆనంద ఉత్సాహ పూరిత కోలాహలంగా జరుపుకుందాం పూర్వ విద్యార్థులు రండి రారండి 31వ తేదీ జనవరి 20 25 ఉదయం 9 గంటలకు మన స్కూలుకు రావలసిందిగా పూర్వ విద్యార్థుల సంఘం పిలుపు. మాంట్ ఫోర్ట్ గారి 352 జన్మదిన సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘ ఆధ్వర్యంలో డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్స్ సందర్భంగా ఈరోజు మధ్యాహ్నం గవర్నమెంట్ హాస్పిటల్ ఆవరణలో మాతా శిశు కేంద్రంలో అన్నదాన లికార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ కిరణ్ సూపరెంట్, ఆర్ ఎమ్ ఓ డాక్టర్ రాంబాబు ప్రసంగిస్తూ పూర్వ విద్యార్థులు ఈ విధమైనటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అదేవిధంగా నేటి విద్యార్థులకు మెరిట్ అవార్డ్స్ ఆనాడు బోధించిన ఉపాధ్యాయుల పేరుతో ఇవ్వటం చాలా హర్షించితగ్గ విషయం అని ఈనాటికి స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తున్న పూర్వ విద్యార్థుల సంఘాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మౌంట్ ఫోర్ట్ గారి ఫోటో కు అధ్యక్షులు ఆర్ జె సి కృష్ణ గారు పూలమాల వేసి నివాళులర్పించారు ప్రధాన కార్యదర్శి వంజాకు లక్ష్మీనారాయణ రావ్ కోశాధికారి రమేష్ బాబు కార్యవర్గ సభ్యులు డాక్టర్ హనుమాన్ , డాక్టర్ అయ్యదేవర రాంబాబు, ప్రవీణ్, వై వి శర్మ, మానుకొండ శివకుమార్, లక్ష్మణ బాబు, భవాని ప్రసాద్, బెండడి కుమార్, పాపిట్ల ఉపేందర్, బాల శౌరి, శేఖర్ ప్రభు దాసు తదితరులు పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. హాస్పిటల్లోని బాలింతలు, రోగులు, సహాయకులకు భోజనాలు అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరోజనవరి 29
వైద్య ఆరోగ్య గణాంక శాఖ ఈ రోజు టిఎన్ జిఓజిల్లా కార్యాలయం లో నూతనం గా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులను గుంటుపల్లి శ్రీనివాస్ , కొనిదేన శ్రీనివాస్ గార్లను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్ ఎస్ .ఓ వేణుమాధవ్ డి వై ఎస్ ఓ ప్రగతి ఏ ఎస్ ఓరాంబాబు, పెద్దగోపతి, లక్ష్మీనరసయ్య, పి హెచ్ సి వైరా కృష్ణ, పి హెచ్ సి నేలకొండపల్లి, డేవిడ్, లీడ్ కంప్యూటర్స్ పాల్గొనటం జరిగింది.

# సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందించాలి

**సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ డిమాండ్ ఖమ్మం అర్బన్ తాసిల్దార్కు వినతి ధర్నా**




ఖమ్మం నీల గిరివార్త బ్యూరో జనవరి 29
కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా రైతు భరోసా సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాలలో నిజమైన అర్హులకు మాత్రమే ఇవ్వాలని, వీటి మంజూరులో ఇందిరమ్మ కమిటీల రాజకీయ జోక్యం ఉండరాదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ డిమాండ్ చేశారు.
బుధవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపు మేరకు మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నయా బజార్ సెంటర్ నుండి పీఎస్ఆర్ రోడ్డు మీదగా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ కు ప్రతినిధి బృందం వినతి పత్రం సమర్పించింది.
ఈ సందర్భంగా ఆవుల అశోక్ మాట్లాడుతూ ప్రజా పాలనలో లక్షలాది మంది పేదలు దరఖాస్తు చేసుకుంటే అధికారులు సర్వే అనంతరం గ్రామసభలో ప్రకటించిన లిస్టు అనేక తప్పుడు తడకలు ఉన్నాయని ఆయన అన్నారు వీటికి కారణం ఇందిరమ్మ కమిటీ లేనని ఆయన విమర్శించారు ఇందిరమ్మ కమిటీలు అరకులని పక్కనపెట్టి అనర్హుల పేర్లు ప్రకటించడం జరిగింది అని గ్రామ కమిటీలలో చదివిన లిస్ట్ సర్వే నిర్వహించాలని ఆయన కోరారు అర్హత కలిగిన నిరుపేదలు ఉన్నప్పటికీని సంక్షేమ పథకాలను అధికారులు ఎంపిక చేయుటంలో అవకతవకలు జరిగితే తక్షణమే వాటిని పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ నాయకులు కే శ్రీను సత్తార్ కే శ్రీనివాస్ నరసింహారావు లెనిన్ జాస్మిన్ రామారావు శారద సుజాత వెంకటేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# థియోలాజికల్ యూనివర్సిటీ ద్వారా డాక్టర్ రేట్ తీసుకున్న కొరిపల్లి శ్రీనివాస్

**శాలువా కప్పి అభినందనలు తెలియజేసినకూరపాటి ప్రదీప్ కుమార్**



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరోజనవరి 29
డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ శ్రీ అభయ హాస్పిటల్, కూరపాటి పిల్లల వైద్యశాల చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ గారు డాక్టరేట్ పొందిన కొరిపల్లి శ్రీనివాస్ గారిని ఖమ్మం శ్రీ అభయ హాస్పిటల్ వైరా రోడ్డు ఖమ్మం నందు శాలువా కాపీ అభినందనలు తెలిపి మాట్లాడుతూ తల్లి తండ్రి కూతురు పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు ప్రజలకు చేస్తున్న సేవ కు మంచి గుర్తింపునిచ్చి "డాక్టర్ రేట్ " తీసుకున్నందుకు అభినందనలు తెలియజేసినారు శ్రీ అభయ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న హాస్పిటల్ స్టాఫ్ నాగేశ్వరరావు నజీర్ రవి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు కొరిపల్లిశ్రీనివాస్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరోజనవరి 29:
పాలేరు నియోజకవర్గ శాసన సభ్యులు, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సిఫారసు మేరకు ఖమ్మం రూరల్ మండల లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చెక్కుల పంపిణీకి ముఖ్యఅతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. మొత్తం 70మంది లబ్ధిదారులకు రూ. 26లక్షల విలువైన చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు కోటి రమణ, పీసీసీ సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, నాగండ్ల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పంతులు నాయక్, చిన్న కృష్ణారావు, వంగూరి రవి, నాయకులు మద్ది మల్లారెడ్డి, మద్ది వీరా రెడ్డి, కేతినేని వేణు, అజ్మీర అశోక్ నాయక్, వీరెల్లి అప్పారావు, భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, రంజిత్ నాయక్, తోట వీరభద్రం, కుర్మారావు, గుడిచుట్టూ వెంకన్న, ప్రతాపనేని రఘు, తమ్మినేని నవీన్, 60వ డివిజన్ కార్పొరేటర్ నిరంజన్, వీర్ల వెంకటేష్, తోట చిన్న వెంకటరెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, యాకుబ్, ప్రద్యుమ్న చారి, గునిగంటి సురేష్, బాణోతు రాములు, మలాది మల్లయ్య, కుర్రి హుస్సేన్, సత్తి యాకయ్య, గోపి, వీరబాబు, రానేరు మురళి, వెంకట నారాయణ, మెండే వెంకటేష్ యాదవ్, ఉపేందర్, బాణోతు పాపా నాయక్, డీవీఆర్ బాబు, కాటయ్య, మోసిన్, సైదులు, ఇబ్రహీం, నూకరపు వెంకటేశ్వర్లు, గుడవర్తి సురేష్, వెంకన్న, చందా, మాలోతు భోజ్య నాయక్, లింగా శ్రీనివాస్, వెంకట్రావ్, హరి, కోట వెంకటేశ్వర్లు, వినోద్, యర్రం శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం మాల మహానాడు టౌన్ ముఖ్య కార్యకర్తల సమావేశం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త



భద్రాచలం భూపతి రావు కాలనీ నందు చినిగిరి చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన భద్రాచలం మాల మహానాడు టౌన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశంలో మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ ఈనెల 31 వ తారీఖున శుక్రవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం నగర ముందు రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగే మాల మహానాడు ఆధ్వర్యంలో విద్యార్థిని ప్రగతిశీల మాల విద్యార్థులు సమైక్య తెలంగాణ ఆవిర్భావ కు కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు ఉన్న మాల విద్యార్థులు మాల ఉద్యోగస్తులు, మాల లాయర్లు, అంబేద్కర్ అభిమానులు మాల మహిళలు, మాల మహానాడు నాయకులు అందరూ పాల్గొని ఖమ్మంలో జరగబోయే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దాసరి శేఖర్ అన్నారు, ఈ కార్యక్రమంలో రామకృష్ణ, కందుల పాపయ్య, దేవరాజ్, అర్జున్ కుమార్, శీను, రమణయ్య, రమేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.